


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL | ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి | బుధవారం 02 మార్చి 2022 సంపుటి: 03 సంచిక: 175 పేజీలు: 4 వెల: రూ 3-00


## పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకలు

ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



గుంటూరు పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకలలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ చారిత్రత్మక పాఠశాలగా ఉన్న ఈ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకలలో పాల్గొనడం ఆనందంగా ఉంది. నేటి యువత పాటిబండ్ల సీతారామయ్య ను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలి. ఉన్నతమైన విద్యావిలువలు కలిగిన పాఠశాలలో చదువుకొని విలువలు కలిగిన వ్యక్తులుగా మిగలాలి. ప్రతి వ్యక్తి సమాజం కోసం పనిచేసేటట్లు ఉపాధ్యాయులు మాత్రమే తీర్చి దిద్దగలరు. సమాజంలో రోజురోజుకు విలువలు తగ్గిపోతున్న తరుణంలో నాయకులు క్రమశిక్షణ కలిగివునీ డాలని హితవుపలికారు. నాయకులు క్రమశిక్షణతో సమాజంలో ఉండాలని వేదికలను మంచిమాటలకు ఉపయోగించాలని, వేదికలమీద ఇష్టానుసారంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని గుర్తు చేశారని అన్నారు.గుంటూరు జిల్లా వ్యాప్తంగా విద్యను ప్రోత్సహించారు కాబట్టే ఇప్పటికి అనేకమంది చేత పొగడబడుతున్నారు. ప్రతి విద్యార్థి విలువలతోకూడిన పద్ధతితో ముందుకువెళ్లి ఉన్నత విద్యలు అభ్యసించాలని అన్నారు. విద్యను కూడా వ్యాపారంగా మార్చిన సంస్థలను చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యలో ఉన్న పరమార్ధాన్ని గుర్తించి విద్యార్థులు ముందుకు నడవాలి. పరభాషా వ్యామోహన్ని సమాజం విడనాడాలి. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కపడుకోవాల్సిన అగత్యం ఏర్పడింది. ఇప్పటికి కూడా నాడ్రస్ మారలేదు, నా అడ్రెస్ మారింది. కానీ సంప్రదాయాన్ని మరవకుండా ఉన్నవాడే శాశ్వతంగా నిలబడగలుగుతారు. తెలుగు భాషా మాతృభాషను గౌరవించడం నేర్చుకోవాలని హితవుపలికారు. దేవుడి దగ్గరకు వెళ్ళడానికి ఎలాంటి భాషాభేదం లేదని అన్నారు.నేనుకూడా వీధిబడిలోనేచదువుకున్నాను, ప్రధాని మోడీ,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికూడా వీధి బడిలోనే చదువుకున్నారు. మాతృభాషలోనే ప్రతి విద్యార్థి చదువుకోవాలని సూచించారు.నేటికాలంలో యువత లేజీగా తయారయ్యారు, ప్రతిరోజు యోగ, వ్యాయాయం తప్పక ఆచరించాలి .ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక, ప్రకృతితో కలసి జీవించాలని అన్నారు.విద్యతోనే ప్రతిఒక్కరు విజయాలను సాధించడానికి అవకాశం ఉంది.ప్రతి ఒక్కరూ లక్ష్యంతో పనిచేసి సమాజానికి సేవచెయ్యలని హితవుపలికారు. భారత దేశం శక్తివంతమైన దేశంగా ఉండటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అయన సూచించారు.

# ఈ నెల 4న సీఎం జగన్ పోలవరం పర్యటన



అమరావతి పోలవరం ప్రాజెక్టు పై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పీడ్ పెంచుతున్నారు. పోలవరాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్రం చొరవ తీసుకోవాలని అయన కేంద్రాన్ని ఇప్పటికే అనేకసార్లు అభ్యర్థించారు. పోలవరంపై గతంలోనూ అనేక సార్లు స్పందించిన కేంద్రం, ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామంటూ హామీలు కూడా ఇచ్చింది. ఈ మధ్య.విజయవాడ కు వచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా పోలవరం ప్రాజెక్టు ప్రారంభానికి తాను కచ్చితంగా వస్తానంటూ చెప్పిన

### కేంద్రమంత్రితో కలిసి ప్రాజెక్ట్ పరిశీలన.. క్షేత్ర స్థాయి పరిశీలన కేంద్ర జల్ శక్తి శాఖ అధికారులతో సమీక్ష

విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి షెకావత్తో సీఎం జగన్మోహన్ రెడ్డి భేటీ కానున్నారు. ఈ నెల 4వ తేదీన పోలవరం జాతీయ ప్రాజెక్టు పనులను కేంద్ర మంత్రితో కలిసి జగన్ క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్నారు. సందర్శన అనంతరం కేంద్ర జల్ శక్తి శాఖ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ), రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో కేంద్ర మంత్రి షెకావత్, సీఎం జగన్ సమీక్ష నిర్వహిస్తారు.2017-18 ధరల ప్రకారం ఆమోదం తెలిపిన సవరించిన అంచనా వ్యయం రూ.55,548.87 కోట్లకు ఇన్వెస్ట్మెంట్ క్లియరెన్స్ ఇచ్చి.. నిధులు విడుదల చేయాలని సీఎం జగన్ కోరనున్నట్లు సమాచారం. పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించడానికి కేంద్ర మంత్రి షెకావత్ ఈ నెల 3వ తేదీన వస్తున్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్లో ఉన్న డిజైన్లను సీడబ్ల్యూసీతో వేగంగా ఆమోదించడానికి చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి అనిల్ కుమార్ ఆదేశించారు. ముంపు గ్రామాలలోని నిర్వాసితుల పునరావాసంపై కూడా అధికారులతో మంత్రి చర్చించారు.

## రాష్ట్రపతి కోవింద్‌తో ప్రధాని మోదీ భేటీ...



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఉదయం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో సమావేశమయ్యారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై భారతదేశం యొక్క ప్రతిస్పందనతో సహా పలు అంశాలను ప్రధాని మోదీ రాష్ట్రపతికి వివరించినట్లు అధికారవర్గాలు తెలిపాయి.రాష్ట్రపతిని కలిసే ముందు ప్రధాని ఉక్రెయిన్ పరిస్థితిపై జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమయంలో నలుగురు కేంద్ర మంత్రులను ఉక్రెయిన్ పొరుగు దేశాలకు భారతదేశ ప్రత్యేక రాయబారులుగా పంపించాలని ప్రధాని నిర్ణయించారు. ఉక్రెయిన్ యుద్ధ ప్రాంతంలో చిక్కుకున్న భారతీయులను తరలించే ఆపరేషన్‌ను సమన్వయం చేసేందుకు మోదీ మంత్రులను పంపించారు.హర్దీప్ పూరీ హంగేరీలో ఉండగా, పోలాండ్‌లో భారతీయుల తరలింపు కార్యకలాపాలను వీకే సింగ్ పర్యవేక్షిస్తారు. రొమేనియా, మోల్డోవా నుంచి తరలింపు ప్రయత్నాలను జ్యోతిరాదిత్య సింధియా చూసుకుంటారు. కిరణ్ రిజిజు స్లోవేకియాలో ఉక్రెయిన్ నుంచి భూ సరిహద్దుల ద్వారా వచ్చిన భారతీయుల తరలింపును పర్యవేక్షిస్తారు.మంగళవారం ఉదయం ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన 182 మంది భారతీయ పౌరులతో ఏడవ తరలింపు విమానం ఆపరేషన్ గంగాలో భాగంగా భారతదేశానికి తిరిగి వచ్చింది. ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రకటించినప్పటి నుంచి అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తీసుకురావడానికి భారత ప్రభుత్వం సమన్వయంతో ప్రయత్నాలు చేస్తోంది.ఉక్రెయిన్‌లో పరిస్థితిపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి మంగళవారం నిర్వహించిన అత్యవసర చర్చలో భారత్ ఓటింగ్‌కు దూరంగా ఉంది.

## ఉక్రెయిన్ ఆక్రమణకు వెళ్లిన రష్యాకు తీవ్ర ప్రతిఘటన

### వేగం తగ్గిన రష్యా సైన్యం తీరు పట్ల పుతిన్ అసహనం!

న్యూ ఢిల్లీ మార్చ్ 1 ఉక్రెయిన్ ఆక్రమణకు వెళ్లిన రష్యాకు తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. దీంతో రష్యా వెనుకబడినట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. కీవ్ దిశగా రష్యా సేనలు భారీ సంఖ్యలో వెళ్తున్నా.. అక్కడ ఆ దేశ సైన్యానికి పరాభవం ఎదురయ్యే అవకాశాలు ఉన్నట్లు అమెరికా అంచనా వేస్తోంది. వేగం తగ్గిన రష్యా సైన్యం తీరు పట్ల కూడా పుతిన్ అసహనంతో ఉన్నట్లు కొన్ని వర్గాల ద్వారా వెల్లడైంది. సైనిక అధికారులు ఇస్తున్న సమాచారంతో పుతిన్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ఎన్‌బీసీ తన రిపోర్ట్‌లో పేర్కొన్నది. చాలా ఆవేశం, కోపంతో కింద స్థాయి సైనికాధికారులపై పుతిన్ విరుచుకుపడినట్లు అమెరికా ఇంటెలిజెన్స్ తన రిపోర్ట్‌లో చెప్పింది. సాధారణంగా ఎమోషన్స్‌ను కంట్రోల్ చేసుకునే పుతిన్.. తమ దేశ సైన్యం నత్తనడకను వెళ్తున్న తీరుపై ఆగ్రహంతో ఉన్నారు. ఒంటరిగా మారుతున్న పుతిన్‌కు.. తన సబార్డినేట్స్ తప్పుడు సమాచారం చేరవేస్తున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌లో జరుగుతున్న పరిణామాలపై పుతిన్‌కు అవగాహన ఉండదని భావిస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. తాము వేసుకున్న ప్రణాళిక కన్నా రష్యా దళాలు.. వెనుకబడి ఉన్నట్లు తేలిందని అమెరికా సెనేటర్ క్రిస్ మర్ఫీ అన్నారు. సెక్యూర్టీ బ్రీఫింగ్‌కు సంబంధించిన క్లాసిఫైడ్ సమాచారాన్ని ఆయన బయటపెట్టారు. రష్యా సైనిక సామాగ్రి, లాజిస్టిక్స్ అంశంలో విఫలమైనట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉక్రెయిన్‌కు సప్లయ్ లైన్స్ అన్నీ అనుకూలంగా ఉన్నాయని, కానీ రాబోయే రోజుల్లో కీవ్‌లో రష్యా తిష్టవేసే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. ఇక ఆ సమయంలో అక్కడ తీవ్ర రక్తపాతం తప్పదన్నారు. కీవ్ కోసం పోరు చాలా సుదీర్ఘంగా సాగుతుందని, పెను విధ్వంసం, రక్తపాతం అనివార్యమవుతుం దన్నారు. ఉక్రేనియన్లు వీధి పోరాటాల కోసం ప్రిపేరవుతున్నట్లు మర్ఫీ తెలిపారు. మరో వైపు అమెరికాతో పాటు కూటమి దేశాలు పుతిన్ ఆస్తుల్ని సీజ్ చేసే ప్రక్రియలో మునిగాయి. ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే ఫండ్ కోసం బిల్లును పాస్ చేసేందుకు అమెరికా ప్రయత్నాలు మొదలుపెట్టింది.



## ఏపీలో లా అండ్ ఆర్డర్ వైసీపీ అండర్‌లో ఉంది: లోకేష్

అమరావతి: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనలో దళితులకు రక్షణ కరువైందని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పెద్దకంటిపల్లిలో అప్పు చెల్లించలేదని దళితుడు చంద్రన్‌పై.. ఈశ్వర్‌రెడ్డి విచక్షణారహితంగా దాడి చేశాడన్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి అనుచరుడే ఈశ్వర్‌రెడ్డి అని లోకేష్ చెప్పారు. దళితులపై వైసీపీ శ్రేణులు దమనకాండ సాగిస్తున్నారని మండిపడ్డారు. బాధితులు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని, ఏపీలో లా అండ్ ఆర్డర్ వైసీపీ అండర్‌లో ఉందన్నారు. పోలీసులు వైసీపీకి వత్తాసు పలకడం ఇకనైనా మానుకోవాలన్నారు. దళితుడిపై దాడి చేసిన ఈశ్వర్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని లోకేష్ డిమాండ్ చేశారు.



## 'ఇదంతా చంద్రబాబు కనుసన్నల్లోనే'



తాడేపల్లి: వైఎస్ వివేకా హత్యపై టీడీపీ దుష్ప్రచారం చేస్తోందంటూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'వివేకా హత్య కేసులో రాజకీయరంగు పులిమి విశృంఖలంగా వ్యవహరిస్తున్నారు. ఎంత బురదజల్లుతున్నా ఇంతకాలం ఓపిగ్గా ఉన్నాం. వివేకా సొంత కుటుంబ సభ్యులే ఆరోపణలు చేయడం దారుణం. ఎలాంటి ఆధారలు లేకుండా సునీత ఆరోపణలు చేస్తున్నారు. సునీత చంద్రబాబు చేతిలో పావుగా మారారని అనిపిస్తోంది.వివేకా హత్యపై రోజుకో ఆరోపణ చేస్తున్నారు. ఎల్లో మీడియా దిగజారుడు కథనాలు ప్రచారం చేస్తోంది. చంద్రబాబు, ఎల్లో మీడియా చేస్తోంది పూర్తిగా రాజకీయ కుట్రే. ఒకరి తర్వాత ఒకరు పద్ధతి ప్రకారం దుష్ప్రచారం చేస్తున్నారు. కుట్ర పూరితంగా వెనకుండి చంద్రబాబే నాటకమాడిస్తున్నారు. ఇదంతా చంద్రబాబు కనుసన్నల్లోనే జరుగుతోంది. కనీసం సిగ్గూ, ఎగ్గూ లేకుండా కథనాలు ప్రచారం చేస్తున్నారు. చనిపోయిన వివేకా ఆత్మక్షోభించేలా వ్యవహరిస్తున్నారు. అవినాష్‌రెడ్డిపై కుట్రపూరితంగా ఆరోపణలు చేస్తున్నారు. మూడేళ్లుగా కుట్రలు పన్నడమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నారు. చంద్రబాబు నడుపుతున్న నాటకాలు బయపడుతున్నాయి. ఓ వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రజల్లో విషం ఎక్కించే కుట్ర జరుగుతోంది. నేరుగా ఎదుర్కోలేక వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా వివేకా కుమార్తె అని ప్రచారంలో ఉంది. కొన్ని పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. ఆ పార్టీలోకి వెళ్లాలంటే వెళ్లొచ్చు. కానీ వ్యక్తిగత హననం సరికాదు.రాజకీయంగా ఎదుర్కోలేక వివేకా కుమార్తె, అల్లుడిని కలుపుకుని? చంద్రబాబు కుట్రకు తెరలేపుతున్నారు. సీబీఐ విచారణను ప్రభుత్వం కూడా స్వాగతించింది. ఎన్డీఏ నుంచి బయటకు రాగానే చంద్రబాబులా సీబీఐకి నో ఎంటీ అని వేం చెప్పలేదు' అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి చంద్రబాబు తీరును ఎండగట్టారు.

## తెలుగు రాష్ట్రాల్లో భక్తులతో శైవక్షేత్రాలు కిటకిట..

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దీంతో మంగళవారం వేకువజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు శైవక్షేత్రాలకు పోటెత్తారు. దీంతో శైవక్షేత్రాలు శివనామస్మరణతో కిటకిట లాడుతున్నాయి. అనేక రూపాల్లో దర్శనమిచ్చే మల్లికార్జున స్వామిని శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. తెలంగాణలోని కీసరగుట్ట, ఏడుపాయుల?, వేయిస్తంబాల దేవాలయం, వేములవాడ రాజన్న ఆలయం, జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం, చెర్వుగట్టు, పానగల్ ఛాయా సోమేశ్వరాలయం.. ఏపిలోని శ్రీశైలం, సప్త నదుల సంగమేశ్వర ఆలయం, పంచారామక్షేత్రం సోమారామం ఆలయం, కోటప్పకొండ దేవాలయం వంటి శైవక్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.



## 'రాజకీయాల్లో మార్గ దర్శకం వహించిన వ్యక్తి యడ్లపాటి'



గుంటూరు: రాజకీయాల్లో మార్గదర్శకం వహించిన వ్యక్తి యడ్లపాటి వెంకటరావు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు అన్నారు. తెనాలిలో యడ్లపాటి భౌతికకాయానికి సోమువీర్రాజు నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి చేయడంలో యడ్లపాటి ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపారు. జిల్లాలో అనేక మందిని రాజకీయాల్లో తీర్చిదిద్దిన వ్యక్తి అని అన్నారు. రాజకీయాల్లో యడ్లపాటి నడవడి వ్యవహార శైలి ఆదర్శనీయమన్నారు. 104 ఏళ్ళ వయస్సులో కూడా సమాజం పట్ల చురుగ్గా ఉండేవాళ్లని చెప్పారు. యడ్లపాటి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానని సోమువీర్రాజు తెలిపారు.

# సంపాదకీయం

బుధవారం 02 మార్చి 2022

## పాకిస్తాన్ పై రష్యా వ్యూహామేనా....

ఉక్రెయిన్' పై రష్యా దాడి చేసింది. యుద్ధం సాగిస్తోంది. అగ్రరాజ్యం అమెరికా సహా అనేక దేశాలు ఆంక్షలు విధించినా, బెదిరించినా, హెచ్చరికలు చేస్తున్నా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ ' పుతిన్ వెనకడుగు వేయడం లేదు. యుద్ధం జరుగుతోంది. ఇరువైపులా ప్రాణనష్టం జరుగుతోంది. ప్రపంచ దేశాల మీద యుద్ధ ప్రభావం కనిపిస్తోంది. మన దేశం అందుకు మినహాయింపు కాదు. నిజానికి, ఈ యుధం మనకో పాఠం. ఇరుగు పొరుగు దేశాలతో పొంచి ఉన్న ముప్పును ఉపేక్షించడం ఎంత మాత్రం తగదని, మన దేశం ఏడు పదులకుపైగా సాగిస్తున్న దౌత్యనీతి లోని డొల్లతనాన్ని ఎత్తిచూపుతున్న హెచ్చరిక. అందుకే, ఉక్రెయిన్' పై రష్యా సాగిస్తున్న యుద్ధం మన దేశానికి సంబంధించినంత వరకు మరో కోణాన్ని ఆవిష్కరిస్తోంది. పాక్' ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) సంగతేంటనే ప్రశ్నను తెర మీదకు తెస్తోంది. ఇంకొంత లోతుల్లోకి వెళ్లి అఖండ భారత్ దిశగా ఆలోచనలు సాగుతున్నాయి. నిజానికి అఖండ భారత్' అనేది ఒక విశాల దృశ్యం. పాకిస్థాన్- బంగ్లాదేశ్- బర్మా- టిబెట్- ఆఫ్గనిస్తాన్- శ్రీలంక- నేపాల్- భూటాన్ లను కలిపి.. అఖండ భారత్ అంటారు. ఒక విధంగా చెప్పాలంటే బ్రిటిష్'కు ముందున్న భారతదేశం ఇది. ఈ దేశాలు ఒక్కొటిగా భారత్ నుంచి విడిపోయాయి. కొన్ని, బ్రిటిష్ పాలన కాలంలో మన నుంచి విడిపోతే, పాకిస్థాన్. పాక్ నుంచి బంగ్లాదేశ్ ఆ తర్వాత విడిపోయాయి. ఇపుడు మనకు పక్కలో బల్లెం అయ్యాయి. అలాగే, రష్యా, ఉక్రెయిన్ దేశాలు కూడా సోవియట్ యూనియన్ నుంచి విడిపోయిన దేశాలు. అయితే, ఇప్పుడు రష్యా, నాటో'ను బూచిగా చూపించి, దయాది దేశం పై యుద్ధానికి దిగింది. ఒక విధంగా చూస్తే ఉక్రెయిన్ కి పాకిస్థాన్' కి కూడా పోలికలు ఉన్నాయి. నిజానికి, రష్యా, ఉక్రెయిన్.. సోవియట్ యూనియన్ నుంచి సశాస్త్రీయంగా విడిపోయాయి. సర్వామోదంతో విడిపోయాయి. అయినా ఉక్రెయిన్ నాటో దేశాలతో కలుస్తాను అని అంటేనే తమ దేశానికి అది భవిష్యత్'లో ముప్పుగా పరిణమిస్తుందని రష్యా ప్రెసిడెంట్ పుతిన్ ఉక్రెయిన్' ని జయించి తమ దేశంలో కలుపుకోవాలని చూస్తున్నాడు. స్వాతంత్రానికి ముందు భారత్ నుంచి విడిపోయిన దేశాల సంగతి ఎలా ఉన్నా, స్వాతంత్రానికి, 'షరతు' గా మత ప్రాతిపదిక ముక్కలైన భారతదేశం( భారత్ -పాక్)ల సంగతేంటి? పాక్'ను మన దేశం ఎందుకు అక్రమించుకోకూడదు? అనే చర్చ జరుగుతోంది. అలాగే, మన దేశంపై దాయాది దేశం సాగిస్తున్న ఉగ్రదాడికి స్థావరంగా నిలిచిన పాక్ ఆక్రమిత కశ్మీర్'ను మన దేశంలో విలీనం చేసుకోవాలనే ఆలోచన దేశ వ్యాప్తంగా చర్చకు వస్తోంది. దేశ స్వాతంత్ర సంగ్రామం చివరి క్షణం వరకు ఒకటిగా ఉన్న, పాకిస్థాన్ని భారత్ ఎందుకు తిరిగి కలుపుకోకూడదు అన్న కొత్త చర్చ కూడా వస్తోంది. పాక్ సైతం భారత్' ని ఇబ్బంది పెట్టడానికి సరిహద్దులలో చైనాకు చోటిస్తోంది. ఆ విధంగా భారత్'కి నిరంతర ముప్పు తెచ్చేలా ప్రయత్నాలు సాగిస్తోంది. ఇప్పుడు కొత్తగా పన్నే కుట్రలకు తోడు గడచిన ఏడు దశాబ్దాలలో పాకిస్థాన్ సాగిస్తున్న నిరంతర ప్రచ్ఛన్న యుద్ధానికి మన దేశం ఎంతో మూల్యం చెల్లించింది.నిజానికి పాకిస్థాన్' మన దేశంపై వెయ్యేళ్ళ యుద్ధం ప్రకటించింది. అయినా, మన దేశం చేతులు కట్టుకుని శాంతి మంత్రం జపిస్తోందనే విమర్శ ఒక వైపు, మన దేశం పాక ఆక్రమిత కశ్మీర్ చేసిన సర్జికల్ స్ట్రైక్' ను ప్రశ్నించే గొంతులకలు మరొక వైపు వినిపిస్తున్నాయి. మరో వైపు తమ దేశానికి ముప్పు అన్న ఒకే ఒక సాకుతో ఉక్రెయిన్' పై యుద్ధం చేస్తున్న రష్యా, చివరకు అణు యుద్ధానికి కూడా సిద్ధమంటోంది. అంతే కాదు, ప్రపంచ దేశాలు పుతిన్' ను తప్పు పడుతున్నా, తమ దేశం కోసం తాను చేస్తోంది రైటు అని పుతిన్ అంటున్నాడు. మరి మన దేశం సంగతేంటి, భవిష్యత్'లోనే కాదు, గతం నుంచి వర్తమానంలోనూ పక్కలో బల్లెంలా మారిన పాక్ పై మన దేశం యుద్ధం చేసి, పాక్ అక్రమిత కశ్మీర్' ను స్వాధీనం చేసుకుంటే తప్పేంటి? దేశ దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం అఖండ భారతాన్ని తిరిగి సాధించేందుకు ఎందుకు ప్రయత్నం చేయకూడదు అన్న ప్రశ్న వస్తోంది. నిజానికి, సంఘ్ పరివార్ సంస్థల ఎజెండాలో మొదటి నుంచి కూడా అఖండ బారత్. ఉండనే ఉంది. ఇక ముందు మోడీ ప్రభుత్వం ఏమి చేస్తుందో, చూడవలసి వుంది. మోడీ ..పుతిన్ అదుగులో అడుగేస్తారా? అఖండ భారత్ సంగతి ఎలా ఉన్నా, పాక్ ఆక్రమిత కశ్మీర్' ను అయినా స్వాధీనం చేసుకుంటారా? భారత మాత నుదుటన కశ్మీర్ సిందూరం అద్దుతారా? ఇవే ఇప్పుడు దేశంలో వినవస్తున్న ప్రశ్నలు, ఒకే విధంగా మెజారిటీ ప్రజల ఆకాంక్షలు.. చూడాలి ఏమి చేస్తారో మోడీ?

# జగన్ కు ఇంటిపోరు తప్పదా

కడప, మార్చి 1, వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సునీత ఇచ్చిన వాంగ్మూలం సంచలనంగా మారింది. సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో సునీత తన అన్న జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన తండ్రి హత్య కేసులో అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి హస్తం ఉందని తాను జగన్ కు చెప్పానని, అయితే దానిని తేలిగ్గా కొట్టిపారేశారని సునీత తెలిపారు. వారిని అనవసరంగా అనుమానించవద్దని తనకు జగన్ సూచించారన్నారు. సీబీఐతో దర్యాప్తు చేయించాలని తాను కోరగా, దానివల్ల ఏమవుతుంది? అవినాష్ బీజేపీలో చేరతాడని జగన్ అన్నట్లు సునీత సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 11 కేసులకు అది తోడవుతుందని జగన్ తేలిగ్గా కొట్టిపారేశారని సునీత తెలిపారు, దాంతో పాటు వాళ్లను అనుమానించవద్దని, బహుశ నీ భర్తే హత్య చేయించి ఉండవచ్చని అని కూడా అనడంతో తన గుండె పగిలినట్లయిందని సునీత ఆరోపించారు. అనుమానితుల జాబితాలో ఈసీ గంగిరెడ్డి ఆసుపత్రిలో పనిచేసే కాంపౌండర్ పేరు చేరిస్తే అందుకు జగన్ కోప్పడ్డారన్నారు. చిన్నాన్న ప్రాణం కంటే కాంపౌండర్ ఆయనకు ఎక్కువయ్యారని సునీత అన్నారు. వివేకా చనిపోయిన విషయం తెలుసుకుని బాణసంచా కాల్చేందుకు కొనుగోలు చేసిన వ్యక్తిని ఎందుకు వదిలిపెట్టారో తనకు అర్థం కావడం లేదని సునీత వాపోయారుఇక్కడ పరిస్థితులు చూసిన తర్వాత తనకు న్యాయం దక్కదని భావించి తాను సీబీఐ చేత విచారణ జరిపించాలని కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని సునీత తెలిపారు. తన తండ్రి వివేకాపై కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శంకర్ రెడ్డిలు రాజకీయ కక్ష పెంచుకున్నారన్నారు. హత్య జరిగిన విషయాన్ని తాను తొలుత భారతికి, జగన్ కు ఫోన్ చేసి చెబితే తేలిగ్గా తీసుకున్నారని సునీత ఆరోపించారు. తాను వచ్చే వరకూ తండ్రి మృతదేహానికి పోస్టుమార్టం చేయవద్దని చెప్పినా వినకుండా చేసేశారని సునీత తెలిపారు. హత్య జరిగిన చోట ఆధారాలన్నింటిని చెరిపేశారని సునీత ఆరోపించారు. . తన తండ్రికి అత్యంత సన్నిహితుడైన ఎంవీ కృష్ణారెడ్డితో కేసు పెట్టించ వద్దని ఎర్రగంగిరెడ్డి చెప్పాడని అనడంతో దీనిని తాను హత్య గా నిర్ధారించుకున్నానని సునీత తెలిపారు. తన తండ్రి హత్యను గత ఎన్నికల్లో జగన్ రాజకీయంగా వాడుకున్నారని ఆమె వాంగ్మూలంలో పేర్కొన్నారు. తాను జగన్ ను, సజ్జల రామకృష్ణారెడ్డి, గౌతమ్ సవాంగ్ లను ఎంత బతిమాలినా ప్రయోజనం లేకపోయిందన్నారు. తన భర్తే ఈ హత్య చేయించాడని అనడంతో జగన్ తో తాను వాగ్వాదానికి దిగానని సునీత తెలిపారు. తన తండ్రి భరత్ యాదవ్, సునీల్ యాదవ్ లతో కలసి బెంగళూరులో 104 కోట్ల వ్యవహారాన్ని సెటిల్ చేశారని, ఇందులో తన తండ్రికి నాలుగు కోట్లు వచ్చాయని చెప్పారు. భరత్ యాదవ్, సునీల్ యాదవ్ తమ వాటా కోరగా, కోటిన్నర కంటే ఎక్కువనని వివేకా చెప్పారని, బహుశ ఈ హత్యకు ఇది కూడా ఒక కారణమయి ఉండవచ్చని సునీత అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆస్తిగా ఉన్న 600 ఎకరాల్లో తనకు, జగన్, షర్మిలకు రెండు వందల ఎకరాల చొప్పున పంచారని, తన వాటాను ఎకరాకు లక్ష ఇచ్చి వాళ్లే తీసుకున్నారని సునీత తెలిపారు. అవినాష్ రెడ్డితో తన భర్త కుమ్మక్కయినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు.

# కోడెల కుటుంబానికి కష్టమేనా

గుంటూరు, మార్చి 1, ఒక్క నియోజకవర్గం ఇన్ ఛార్జిని నియమించడానికి చంద్రబాబుకు మూడేళ్లు సమయం కూడా సరిపోవడం లేదు. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత ఆ నియోజకవర్గానికి ఇన్ ఛార్జిలేరు. పార్టీలో నేతలు ఐదు గ్రూపులుగా విడిపోయి ఇన్ ఛార్జి పదవి కావాలని గట్టిగా పట్టుబడుతుండటంతో చంద్రబాబు కూడా ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో టీడీపీకి ఇప్పుడు ఒక్క ఇన్ ఛార్జి అంటూ లేకపోయారు. నేతలు మాత్రం తామే ఇన్ ఛార్జి అవుతామంటూ చెప్పుకుని తిరిగేస్తున్నారు.మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ 2014 లో ఈ నియోజకవర్గం నుంచి గెలిచారు. 2019లో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత కోడెల ఆత్మహత్య చేసుకున్నారు. కోడెల శివప్రసాద్ మరణం తర్వాత అక్కడ ఇన్ ఛార్జి లేకుండా పోయారు. నిజానికి కోడెల వారసుడు శివరామకృష్ణకు ఇన్ ఛార్జి పదవిని అప్పగించాల్సి ఉంటుంది. కోడెల కుటుంబంతో చంద్రబాబుకు ఉన్న అనుబంధం, ఆయన పార్టీ కోసం చేసిన సేవను దృష్టిలో పెట్టుకుని కళ్లుమూసుకుని ఇన్ ఛార్జిగా కోడెల శివరామ్ ను నియమించాల్సి ఉంది. కానీ కుదరదు. ఎందుకంటే కోడెల శివరామ్ ను ఆయన సొంత నియోజకవర్గంలోని నేతలే వ్యతిరేకిస్తున్నారు. అధికారంలో ఉండగా తమను ఇబ్బంది పెట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. తమను ఆర్థికంగా కోలుకోలేని దెబ్బతీశారని కొందరు నేరుగా చంద్రబాబుకు కోడెల శివరామ్ పై ఫిర్యాదు చేశారు. కోడెల శివరామ్ కు ఇన్ ఛార్జి పదవి ఇస్తే తాము పార్టీకి రాజీనామా చేస్తామని హెచ్చరికలు కూడా పంపారు. అందువల్లనే కోడెల శివరామ్ పేరు చంద్రబాబు పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. ఆయనను ఇన్ ఛార్జిని చేస్తే లేనిపోని తలనొప్పులు వస్తాయని భావిస్తున్నారు. మరోవైపు సత్తెనపల్లి ఇన్ ఛార్జి పదవి కోసం ఐదుగురు పోటీ పడుతున్నారు. నరసరావుపేట పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు బంధువు నాగబోతు శౌరయ్య తనకు ఇన్ ఛార్జి పదవి కావాలంటున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే ఆంజనేయులు కూడా తనను ఇన్ ఛార్జిని చేయాలని చంద్రబాబును ఇప్పటికి మూడు సార్లు కలిశారు. రాయపాటి సాంబశివరావు కుమారుడు రంగారావు కూడా ఆశిస్తున్నారు. వీరితో పాటు గతంలో గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు? పనిచేసిన అబ్బూరి మల్లి కూడా ఇన్ ఛార్జి పదవి తనకే నంటున్నారు. తనకు లోకేష్ ఆశీస్సులున్నాయని చెబుతున్నారు. మొత్తం మీద ఎటు చూసినా కోడెల శివరామ్ కు సత్తెనపల్లి ఇన్ ఛార్జి పదవి దక్కడం కష్టమేనని అంటున్నారు.

# భావనపాడు..అడగడుగునా అడ్డంకులు

శ్రీకాకుళం, మార్చి 1,భావనపాడు పోర్టు ప్రభావిత ప్రజల ఊసే లేకుండా, నిర్వాసితులతో కనీస సంప్రదింపులు కూడా జరపకుండానే ప్రభుత్వం ఏకపక్షంగా ఏకంగా 717.26 ఎకరాల భూసేకరణకు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై స్థానిక రైతులు, మత్స్యకారులు భగ్గుమంటున్నారు. తమతో కనీస సంప్రదింపులు కూడా చేయకుండా బలవంతంగా 'పోర్టు'ను రుద్దడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో భావనపాడు ప్రాంతంలో పోర్టు నిర్మాణం ప్రతిపాదన ఉండగా, కొత్త లేఅవుట్ ప్రకారం భావనపాడు-మూలపేట మధ్యలో పోర్టు నిర్మాణం చేపట్టనున్నారు. సంతబొమ్మాళి మండలం మూలపేట, మర్రిపాడు, రాజపురం, నౌపడ, నందిగాం మండలం దిమిలాడ నర్సిపురం గ్రామాల్లో భూములను సేకరించనున్నారు. భూ సేకరణకు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ సంతబొమ్మాళి మండలం మూలపేటలో సోమవారం సమావేశం కావాలని పోర్టు ప్రభావిత గ్రామాల ప్రజలు నిర్ణయించుకున్నారు. పునరావాసం, పరిహారం అంశాలు, పోర్టులో ఉద్యోగాలు, మత్స్యకారులకు ప్రత్యేక ప్యాకేజీ తదితర అంశాలపై స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతే ప్రభుత్వం ముందుకెళ్లాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే కోర్టును ఆశ్రయిస్తామని చెప్తున్నారు. 2015 ఆగస్టులో రైతులకు తెలియకుండానే నాటి టిడిపి ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ నోటిఫికేషన్ వేయడంతో భావనపాడు పోర్టు వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యాన హైకోర్టును ఆశ్రయించారు. ఆ నోటిఫికేషన్‌కు కాలపరిమితి తీరిపోవడంతో రద్దయింది. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం భావనపాడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణానికి చకచకా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా కొత్త ప్రాతిపాదనలను సిద్ధం చేసింది. ఈ ఏడాది జనవరిలో టెండర్లను ఖరారు చేసి, విశ్వ సముద్ర ఇంజినీరింగ్ కంపెనీకి రూ.3,600 కోట్లకు అప్పగించింది. తాజాగా పోర్టు కోసం 717.26 ఎకరాలు సేకరించాలని టెక్కలి సబ్ కలెక్టర్ వికాస్ మర్మత్‌ను ఆదేశించింది. వాస్తవానికి కొత్త లేఅవుట్‌కు

అనుగుణంగా 1,010 ఎకరాలు సేకరించాలని గతేడాది ఆగస్టులో ఉత్తర్వులు జారీ చేసింది. పోర్టు నిర్మాణ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న ఎపి మారిటైం బోర్డు తుది కసరత్తు చేసి 717.26 ఎకరాలు కావాలని కోరింది. బోర్డు సూచనలకు అనుగుణంగా అధికారులు ఆ మేరకు భూసేకరణకు సిద్ధమవుతున్నారు. ఇందులో రెవెన్యూ భూమి 90.23 ఎకరాలు, పట్టా భూమి 320.05 ఎకరాలు, కోస్టల్ బెల్ట్ భూమి 122.06 ఎకరాలు, అటవీ భూమి 2.99 ఎకరాలు, ఉప్పు భూములు 234.44 ఎకరాలు ఉన్నట్లు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డిపిఆర్)లో బోర్డు పేర్కొంది. దీంతోపాటు రైలు మార్గానికి 157.09 ఎకరాలు, రోడ్డు మార్గానికి 27.83 ఎకరాలు అవసరం పడుతుందని తెలిపింది. ఇందులో అటవీ, ఉప్పు భూముల క్లియరెన్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఆ భూములను మినహాయించి ప్రస్తుతం 717.26 ఎకరాలను సేకరించనున్నారు.

# మంత్రిగారికి సెబ్ సెగ

ఒంగోలు, మార్చి 1, ఆ మంత్రికి సెబ్ సెగ గట్టిగానే తాకిందా? సెబ్ అధికారులు మంత్రిని పట్టించుకోవడం లేదా? అమాత్యులవారు చెప్పినా వినకుండా.. ఆయన అనుచరుడినే లోపల వేసేశారా? అందుకే ఆయన నిప్పులు చెరిగారా? ఎవరా మంత్రి? ఏమా కథ?మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి. ప్రకాశం జిల్లాల్లో ఆయన చెప్పిందే వేదం.. శాసనం. అలాంటి మంత్రిని కూడా పట్టించుకోవడం లేదట ఓ ప్రభుత్వ విభాగం. అదే.. ఎక్సైజ్ శాఖ పరిధిలో పనిచేసే స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో.. సెబ్. ఒంగోలు అభివృద్ధిపై పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు మంత్రి బాలినేని. ఆ మీటింగ్‌కు సెబ్ అధికారులు కూడా వచ్చారు. ఆ విభాగం వంతు వచ్చేసరికి మంత్రి ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారట. దాంతో మంత్రి ఎందుకు ఆ స్థాయిలో కోప్పడ్డారు అనేదానిపై ఒక్కటే గుసగుసలు వినిపిస్తున్నాయిఅక్రమ మద్యాన్ని అరికట్టడంతోపాటు అక్రమ ఇసుక తరలింపునూ అడ్డుకునే అధికారం సెబ్‌కు అప్పగించారు. ఆ మధ్య కొత్తపట్నం మండల పరిధిలో ఇళ్ల నిర్మాణానికి ఇసుక తెచ్చుకుంటున్న రైతుపై కేసు పెట్టారట. గ్రామస్థులు రోజంతా ఆందోళన చేయడంతో సెబ్ అధికారులకు అప్పుడే వార్నింగ్ ఇచ్చారట మంత్రి బాలినేని. అలాగే జిల్లాలో ఎక్కువ అక్రమ మద్యం కేసులు నమోదవుతున్నాయని ఒక సందర్భంలో సీఎం జగన్ మంత్రితో అన్నారట. ఇదే సమయంలో కొత్తపట్నం మండలం మడనూరుకు చెందిన మంత్రి ముఖ్య అనుచరుడిపైనే సెబ్ అధికారులు కేసు నమోదు చేయడంతో పరిస్థితి వేడెక్కింది. అది బాలినేనికి మరింత ఆగ్రహం కలిగించినట్టు సమాచారం. వాస్తవానికి గ్రామంలో ఎవరి వాహనాలనైనా సెబ్ అడ్డగిస్తే మంత్రి బాలినేనితో మాట్లాడి విడిపించే బాధ్యత ఆ అనుచరుడిదేనట. అలాంటి వ్యక్తిపైనే కేసు పెట్టడంతో సంచలనంగా మారింది.ఆ కేసు విషయంలో సెబ్ అధికారులను మాత్రమే పిలిచి ప్రశ్నిస్తే లేనిపోని రచ్చ అవుతుందని అనుకున్నారో ఏమో.. ఒంగోలు సమీక్ష పేరుతో అన్ని ప్రభుత్వ విభాగాలను మంత్రి సమావేశానికి పిలిచినట్టు టాక్. ఆ సమీక్షలో సెబ్ వంతు రాగానే బాలినేని బరస్ట్ అయ్యారని అనుకుంటున్నారు. మంత్రి ముఖ్య అనుచరుడిపై కేసు నమోదు చేసిన సమయంలో గ్రామస్థులంతా ఏకమై సెబ్ సీఐ లతతోపాటు పలువురు అధికారులను రౌండప్ చేశారట. ఉదయం నుంచి సాయంత్ర వరకు సమస్య తేలకపోవడంతో వాహనాలను అక్కడే వదిలేసి వెళ్లిపోయారట సెబ్ అధికారులు. ఆ ఘటనపై సీఐ లత ఫిర్యాదు చేయడంతో కేసు కట్టేశారట. ఆ ఘటనపై మంత్రి బాలినేని ఫోన్ చేసినా సెబ్ అధికారులు స్పందించలేదట. ముఖ్య అనుచరుడిపైనే కేసు నమోదు చేసి అమాత్యుల వారికి షాక్ ఇచ్చారు సెబ్ అధికారులు.ఆ కేసుతో లోకల్ అధికారపార్టీ నేతల రగిలిపోతున్నారట. మంత్రి బాలినేని మాట్లాడినా కేసు నమోదైతే తమ పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నట్టు సమాచారం. అధికారపార్టీకి చెందిన తమ వాహనాలపైనే కేసు పెడితే.. గ్రామాల్లో తలెత్తుకుని ఎలా తిరుగుతామని నిలదీసినట్టు తెలుస్తోంది. ఆ ఎఫెక్ట్ వల్లే మీటింగ్‌లో సెబ్ అధికారులపై మంత్రి బాలినేని నిప్పులు చెరిగారని ప్రచారం జరుగుతోంది. ఈ ఎపిసోడ్‌లో అధికారులు మంత్రిని లైట్ తీసుకోవడం.. ఆయన మంత్రి అయితే మాకేంటని వ్యవహరించడం చర్చగా మారింది. మంత్రి చెప్పినా వినకపోవడం.. ఆయన ఫోన్ చేసినా స్పందించకపోవడం సెగలు రేపుతున్నట్టు సమాచారం. మరి.. ఈ ఎపిసోడ్ ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తుందో.. మంత్రిగారి ఆగ్రహం ఎలాంటి మలుపు తీసుకుంటుందో చూడాలి.

# బాపిరాజు కు బెర్త్...

ఏలూరు, మార్చి 1, 2024 ఎన్నికలే టార్గెట్‌గా టీడీపీ అధినేత చంద్రబాబు వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఏపీలో ఇన్‌చార్జ్‌లు లేకుండా ఖాళీగా ఉన్న చోట్ల ఇన్‌చార్జ్‌లను భర్తీ చేస్తూ వస్తున్నారు. ఏ స్థానంలో ఎవరు బలమైన అభ్యర్థో కరెక్టుగా వారికే బాధ్యతలు ఇచ్చేలా పకడ్బందీ వ్యూహాలతో ముందుకు వెళుతున్నారు. పార్టీకి బలమైన జిల్లా అయిన పశ్చిమగోదావరి జిల్లాలోనే కొన్ని నియోజకవర్గాల్లో పార్టీకి దిక్కూ దివాణం లేదు. ఎస్సీ నియోజకవర్గాలు అయిన కొవ్వూరులో టూమెన్ కమిటీ వేశారు. చింతలపూడికి అదీ దిక్కు లేదు. నిడదవోలు ఇన్‌చార్జ్ నాకు వచ్చే ఎన్నికల్లో సీటే వద్దని చెప్పారు. అక్కడ కొత్త ఇన్‌చార్జ్‌ను వేయాల్సి ఉంది. ఇక నరసాపురంలో బలహీన ఇన్‌చార్జ్ ఉన్నారు. ఇదిలా ఉంటే జిల్లాలో ఉండి రాజమండ్రి పార్లమెంటు పరిధిలో ఉన్న నిడదవోలు టీడీపీ టిక్కెట్ ఇన్‌చార్జ్ రేసులో మాజీ జడ్పీచైర్మన్ ముళ్లపూడి బాపిరాజు పేరు గత వారం రోజులుగా బాగా వినిపిస్తోంది.. 2009లో చిన్న వయస్సులోనే తాడేపల్లిగూడెం నుంచి పోటీ చేసిన బాపిరాజు ఆ ఎన్నికల్లో ఓడినా ఐదేళ్ల పాటు నియోజకవర్గంలో పార్టీని కాపాడుకున్నారు. ఈ క్రమంలోనే 2014లో పొత్తులో భాగంగా ఆ సీటు బీజేపీలో మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావుకు ఇచ్చారు. అయితే బాబు బాపిరాజుకు అన్యాయం చేయకుండా జడ్పీచైర్మన్ పదవి జనరల్ కావడంతో ఆయనకు కట్టబెట్టారు. జడ్పీచైర్మన్‌గా ఉన్న ఐదేళ్లు కూడా నియోజకవర్గంలో టీడీపీ కేడర్ కోసం అప్పుడు మంత్రిగా ఉన్న మాణిక్యాలరావుతో ఢీ అంటే ఢీ అనే రేంజ్‌లోనే వెళ్లారు. చివరకు బీజేపీతో పొత్తు పెటాకులు అవ్వడంతో 2019లో సీటు తనకే వస్తుందని చివరి వరకు ప్రయత్నించారు.యితే జిల్లాలో రెండు ఎంపీ (రాజమండ్రితో కలుపుకుని..), 4 ఎమ్మెల్యే సీట్లు కమ్మ వర్గానికి ఇవ్వడంతో బాపిరాజుకు గూడెం సీటు దక్కలేదు. ఇక గత ఎన్నికల్లో పార్టీ ఓడిపోయినప్పటి నుంచి ఇప్పటి వరకు పెద్దగా యాక్టివ్‌గా లేరు. పరామర్శలు, ఇతరత్రా చిన్నా చితకా వ్యవహారాలతోనే సరిపెట్టేశారు. అయితే ఇటీవల బాపిరాజు బర్త్ డే సాక్షిగా బలప్రదర్శన చేశారు. జిల్లాలో పలువురు మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు వచ్చి మరీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బర్త్ డే ర్యాలీ కూడా పెద్ద విజయోత్సవ ర్యాలీలా చేశారు. తాడేపల్లిగూడెం, గోపాలపురం నియోజకవర్గాల్లోనే కాకుండా మెట్ట ప్రాంతంలో ఉన్న ఆయన అనుచరులు అందరితో కూడా ఆయన టచ్‌లోకి వచ్చేశారు. ప్రభుత్వ అక్రమ కేసులపై ఘాటుగా స్పందిస్తూ దమ్ముంటే తనపై ఎన్ని కేసులు పెట్టుకుంటారో ? పెట్టుకోండని సవాల్ విసిరారు. బర్త్ డేకు ముందు నుంచి కూడా బాపిరాజు పేరు నిడదవోలు ఇన్‌చార్జ్ రేసులో వినిపిస్తోంది. అయితే బర్త్ డే ఫంక్షన్ తర్వాత ఇది మరింత విస్తృతంగా వ్యాపిస్తోంది. నిడదవోలు 2009లో ఏర్పడింది. అప్పటి నుంచి మూడుసార్లు టీడీపీ తరపున మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు పోటీ చేశారు. 2009, 2014లో గెలిచిన ఆయన గత ఎన్నికల్లో ఓడిపోయారు. అప్పటి నుంచి రాజకీయ సన్యాసం చేసేశారు. ఒక్కసారి ఓటమితోనే ఆయన రాజకీయం చేయలేని స్థితికి వచ్చేశారు.

# ఎన్నికల కోసం కసరత్తు

విజయవాడ, మార్చి 1, చంద్రబాబు వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు. పార్టీ యంత్రాంగాన్ని యాక్టివ్ చేసే పనిలో ఉన్నారు. ఆయన భారతీయ జనతా పార్టీతో పొత్తుకోనవే ఎక్కువగా తహతహలాడుతున్నారు. ఎక్కువ స్థానాలను పొత్తుల్లో కోల్పోయినా సరే ఈసారి అధికారం చేపట్టాలంటే జనసేనే, బీజేపీల మద్దతు చంద్రబాబుకు అవసరం. ఓట్ల పరంగా జనసేన, నోట్ల పరంగా బీజేపీ సహకారం అవసరమన్నది చంద్రబాబు భావన.పవన్ కల్యాణ్ తో జత కడితే ఒక సామాజికవర్గం ఓట్లతో పాటు యువత ఓట్లు ఎక్కువగా తమ కూటమి వైపు మరలుతాయని చంద్రబాబుకు తెలుసు. పవన్ కల్యాణ? కూడా టీడీపీతో పొత్తుకు సుముఖంగానే ఉన్నారు. దీంతో సీట్ల విషయంలో రాజీ పడయినా పవన్ తో జతకట్టేందుకు మానసికంగా చంద్రబాబు ఎప్పుడో సిద్ధమయ్యారు. వీరి కలయిక ఖాయమని దాదాపు తెలిసిపోయింది. రెండు పార్టీల నేతలు కూడా పొత్తు ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఇక బీజేపీ అవసరం చంద్రబాబుకు చాలా ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీతో సఖ్యత లేకుంటే నిధుల విషయంలో ఇబ్బందులు తప్పవు. ఆ విషయం గత ఎన్నికల్లోనే చంద్రబాబుకు ఎదురయింది. వచ్చే ఎన్నికల్లో జగన్ ను ఎదుర్కొనాలంటే నిధుల అవసరం చాలా ఉంది. నిధులు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నా కేంద్ర ప్రభుత్వానికి భయపడి ఎవరూ ఫండింగ్ చేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతోపాటు ఈడీ, సీబీఐ వంటి సోదాల నుంచి మినహాయింపు లభిస్తుంది. అందుకే కాంగ్రెస్ కు దూరంగా చంద్రబాబు ఉంటున్నారు. కనీసం బీజేపీ యేతర నేతలతో చంద్రబాబు దూరాన్ని మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని చంద్రబాబు బలంగా నమ్ముతున్నారు. త్వరలోనే బీజేపీ అధినాయకత్వం నుంచి పిలుపు వస్తుందన్న ఆశతో ఉన్నారు. ఖచ్చితంగా బీజేపీ తో పొత్తు కుదురుతుందని చంద్రబాబు నేతల వద్ద వ్యాఖ్యానిస్తున్నట్లు తెలిసింది.

## లక్ష్యం 15 లక్షలు.. నిర్మాణం 10 వేలలోపే

తిరుపతి, మార్చి 1,నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు' పథకంలో చేపట్టిన జగనన్న కాలనీల ఇంటి నిర్మాణ పనులు ప్రభుత్వం ఆశించిన స్థాయిలో జరగడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 15.60 లక్షల గృహాలను పూర్తి చేయాలని ప్రభుత్వం టార్గెట్‌గా నిర్ణయించు కున్నప్పటికీ నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. లే అవుట్‌లు పట్టణాలకు దూరంగా ఉండటం, నిర్మాణ సామాగ్రి, మెటీరియల్‌తో పాటు సిమెంటు, ఇనుము ధరలు విపరీతంగా పెరగడం, ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు నిధులు సరిపోకపోవడం, మౌలిక వసతులు సమకూరకపోవడం, మెటీరియల్ రవాణాకు కూడా లబ్దిదారులే ఖర్చులు భరించాల్సి వస్తున్న నేపథ్యంలో ఇళ్ల నిర్మాణానికి లబ్దిదారులు వెనుకడుగేస్తున్నారు. దీంతో ఇప్పటి వరకూ కేవలం 11.65 లక్షల ఇళ్లు మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయి. వీటిలో 8.55 లక్షల లేఅవుట్స్‌లో గ్రౌండింగ్ అయ్యాయి. సొంత స్థలాల్లో నిర్మించేకునే ఇళ్లు, పొజిషన్ సర్టిఫికెట్లు తీసుకున్న వారు 3.10 లక్షలు ఉన్నాయి. మొత్తంగా పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణం జరిగినవి కేవలం 9,947 మాత్రమే ఉన్నాయి. బేస్‌మెంట్ లెవల్ కంటే ఎక్కువగా నిర్మాణాలు సాగిన జిల్లాలను పరిశీలిస్తే చిత్తూరు 44 శాతం, అనంతపురం 30 శాతం, విజయనగరం 30శాతంతో ముందుండగా, నిర్మాణాలు తక్కువగా జరుగుతున్న జిల్లాల్లో గుంటూరు 14 శాతం, కృష్ణ 16 శాతం, కర్నూలు 16 శాతంగా గణాంకాలు సూచిస్తున్నాయి.ప్రభుత్వం హామీతో ఇళ్ల నిర్మాణాలకు బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టినా ఆశించిన ఫలితం రావడం లేదు. ఒక్కో లబ్ధిదారునికి రూ.35 వేల వంతున రుణం మంజూరు చేసేందుకు బ్యాంకులు అంగీకరించాయి.

## భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి

ఏలూరు ప్రసిద్ధి శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగుతున్నాయి. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం నత్తా రామేశ్వరం గ్రామంలో వేంచేసియున్న త్రిలింగ క్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన రామేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది..స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజాదికాలు నిర్వహించారు అర్చకులు.. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లో బారులు తీరారు.. పరశురాముడు ప్రతిష్టించిన శివలింగ నిజరూప దర్శనాన్ని దర్శించేందుకు తెల్లవారుఝామునుండే భక్తులు పోటెత్తారు.. స్వామివారిని దర్శించుకుంటే సకల అభీష్టాలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు

## రెండు లారీల ఢీ?డ్రైవర్ మృతి

విజయనగరం విజయనగరం జిల్లా కొమరాడ మండలం అర్థం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వెనుక నుంచి వచ్చిన లారీ ముందున్న లారీని ఢీ కొంది. ఈ ఘటన లో ఒకరు మృతి చెందారు. వెనక లారీ , ముందు భాగంలో డ్రైవర్ ఇరుక్కుపోయాడు. ఢీకొన్న తర్వాత భారీ ఎత్తున మంటలు వ్యాపించడంతో డ్రైవర్ సాంబయ్య (52) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు గుంటూరు జిల్లా నంబురు గ్రామానికి కు చెందిన వడిగా గుర్తించారు. ప్రమాదంలో లారీ దగ్ధంఅయింది. పార్వతీపురం అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసారు.

## శివరాత్రి రోజు విషాదం..గోదావరి లో మునిగి యువకుడు మృతి

ములుగు మహా శివరాత్రి సందర్భంగా గోదావరి స్నానానికి వెళ్ళి ఓ యువకుడు గల్లంతైన సంఘటన ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం బిల్ట్ ఇంటెక్వెల్ సమీపంలో మంగళవారం ఉదయం జరిగింది. గల్లంతు అయిన యువకుడు భూక్య సాయి ( 20 )గా గుర్తించారు.కమలాపురం టీడీపీ కాలనీకి చెందిన భూక్య సాయి తమ బంధువులు, చట్టుప్రక్కల ఇండ్ల వారితో కలిసి మంగళవారం ఉదయం గోదావరి స్నానం చేయడం కోసం గోదావరికి వెళ్ళారు. గోదావరిలో స్నానం చేస్తుండగా భూక్య సాయి, భూక్య తరుణ్ అనే ఇద్దరు యువకులు గోదావరి నీటి ప్రవాహానికి కొట్టుకుపోతుండగా అక్కడ ఉన్నవారు గమనించి ఇద్దరిని రక్షించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో భూక్య తరుణ్ ను గోదావరి లోపలి నుండి బయటకు తీసి ప్రాణాలతో కాపాడారు. భూక్య సాయి గోదావరిలో మునిగిపోవడంతో ఆచూకీ లభించ లేదు. దీంతో గోదావరిలో గల్లంతయిన భూక్య సాయి ఆచూకీ కోసం భూక్య సాయి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, స్థానికులు గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, మహా శివరాత్రి పండుగ నాడు ఈ దుర్ఘటన జరగడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

విజయవాడ కృష్ణా జిల్లా కంచికచర్ల మండలం పరిటాల శివారు బైపాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డివైడర్ను ఢీకొని అదుపుతప్పిని కారు ద్విచక్రవాహనంపై దూసుకెళ్ళింది. ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న బాలుడుతో పాటు వ్యక్తి మృతి చెందారు. పాపతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు గాయాలు అయ్యాయి. మృతిచెందిన వ్యక్తి కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామానికి చెందిన కృష్ణ పద్మారావు గా గుర్తించారు. కారులో ప్రయాణిస్తు గాయపడిన వ్యక్తి మిస్టర్ కర్ణాటక బాడీ బిల్డర్.

## నిత్యాన్నదాన కార్యక్రమంలో హుకుంపేట జమిందార్ కుటుంబం

<u>86 సంవత్సరాలుగా నిరాఘాటంగా కొనసాగింపు</u>

పోలవరం శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరచంద్ర సరస్వతి.. వారి ఆదేశాలతో 1936 వ సంవత్సరంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని హుకుంపేట జమిందార్ హోతా సీతారామ శాస్త్రి తెలిపారు.శ్రీవీరేశ్వరస్వామి దేవస్థానం ప్రాస్టిత్యం యొక్క గొప్పతనాన్ని భావితరాలకు అందించేందుకు కంకణ బద్ధులు కావాలని హోతా వీరభద్రయ్య కి దిశానిర్దేశం చేశారు. తదుపరి కాలంలో నిత్యన్నదనాన్ని ఆయన కుమారుడు హుకుంపేట జమిందార్ హోతా శివరామశాస్త్రి కొనసాగించడం జరిగింది. ప్రస్తుతం హుకుంపేట జమిందార్ హోతా సీతారామశాస్త్రి , వారి కుమారులు, శివరామశాస్త్రి పెద్ద కుమారుడు శ్రీరామచంద్రమూర్తి నిరంతరం గా కొనసాగిస్తున్నారు. ఆలయ దర్శనానికి వొచ్చే వేలాదిమంది భక్తులకు ఉదయం నుంచి అల్పాహారం, భోజన సదుపాయాలు కల్పించి వారి దాతృత్వాన్ని చాటుకుంటున్నారు.ఈసందర్భంగా హోతా సీతారామశాస్త్రి మాట్లాడుతూ, 1961 నుంచి ఈ కార్యక్రమంలో తాను పాలు పంచుకుంటూ తమ పూర్వీకులు చూపినదారిలో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తమ వంశస్థులు ఈ బృహత్తర కార్యక్రమం ప్రారంభించి 100 సంవత్సరాలు వేడుకలు చేయాలనీ సంకల్పం తో ఉన్నట్లు తెలిపారు. నిర్విరామంగా శివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేసేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

## శివాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వనిత

కొవ్వూరు రాష్ట్రంలో ప్రజలు సుఖః సంతోషాలతో ఉండాలని, రాష్ట్రం జగనన్న పాలనలో సర్వతోముఖాభివృద్ధి సాధించాలని దేవదేవుణ్ణు ప్రార్ధించడం జరిగిందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. తానేటి వనిత పేర్కొన్నారు. మంగళవారం శివరాత్రి పండుగ సందర్భంగా వివిధ ఆలయాలను సందర్శించి మంత్రి పూజాధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఉదయం బ్రాహ్మణగూడెం శివాలయం లోని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కొవ్వూరు పాత శివాలయం లో శివరాత్రి ఉత్సవాల్లో పాలుపంచుకున్నారు. అనంతరం గోష్పాద క్షేత్రంలో నిర్వహించిన అన్నదాన , పాల వితరణ కార్యక్రమం లో మంత్రి పాల్గొన్నారు.



# పూజారి తో బడితె పూజ

<u>ఇదో వింత ఆచారం</u>

అనపర్తి సాధారణంగా దేవుడికి మొక్కులు చెల్లించుకోవాలంటే భక్తులు ఏం చేస్తారు? కొబ్బరికాయలు కొట్టి, డబ్బులు హుండీలో వేసి కోర్కెలు నెరవేర్చమని కోరుకుంటారు. కానీ తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, కొప్పవరంలో మాత్రం వింత ఆచారం ఉంది. ఇక్కడ భక్తులను పూజారి బడితతో కొడుతుంటారు. ఇక్కడ పూజారితో బడిత పూజ చేయించుకుంటే అమ్మ కరుణిస్తుందని భక్తుల నమ్మకం. కర్రి వంశీయుల ఆరాధ్య దైవంగా సత్తెమ్మ అమ్మవారిని కొలుస్తుంటారు. సుమారు 2వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ అమ్మవారి వింత ఆచారాలు ప్రత్యేకంగా ఉంటాయి. రెండేళ్లకొసారి మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో మొదటి రోజు అమ్మవారి కత్రి కుండను మిద్దిపై నుంచి దింపి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఇలా పూజలు నిర్వహించిన కత్రి కుండను మహిళలు తలపై ధరిస్తే సంతానం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. దీంతో సుమారు 4 వందల మంది మహిళలు కత్రి కుండను ధరించి సంతానం కోసం దేవతను మొక్కుతారు. అదే విధంగా రెండో రోజున భక్తులు వేషాలు ధరించి ఊరి చివరన ఉన్న నాగుల పుట్టకు చేరుకుని పూజుల చేసి నాగేదేవకు పాలుపోస్తారు. ఆలయ ప్రాంగణంలో గణపతి ఆకారంలో ఉన్న వేపచెట్టుకు భక్తులు పూజలు నిర్వహించి ముడుపులు కట్టుకుంటారు. ఆలయ ప్రాంగణంలో పూజారి బెత్తంతో సిద్ధంగా ఉంటారు. భక్తుల్ని బెత్తంతో దండించి ఆశీర్వదిస్తారు. ముందు సాఫీగా సాగే బెత్తం బాదుడు రాను రాను ఊపందుకుంటుంది. పూజారితో బెత్తం దెబ్బలు తినేందుకు భక్తులు ఉత్సాహంగా ముందుకు వస్తారు. ఈ తతంగం కన్నుల పండువగా సాగుతుంది. ఇలా దెబ్బలు తినడం భక్తులు అదృష్టంగా భావిస్తారు. ఇలా బడిత పూజ చేయించుకుంటే అమ్మ తమను కరుణిస్తుందని భక్తుల విశ్వాసం. పుట్ట వద్దకు వెళ్ళేందుకు రకరకాల వేషాలు ధరించిన భక్తులు మోటారుసైకిళ్లపై తిరుగుతుండడంతో ఊరంతా కొత్త వాతావరణం ఏర్పడింది. కోయ దొరలు, శక్తి వేషాలు, పురుషులు మహిళలు గాను, చిన్నారులు ఈశ్వరుడు, శ్రీకృష్ణుడు తదితర వేషాలతో భక్తులను ఆకట్టుకున్నారు.

# వివేకాందందరెడ్డి దారుణ హత్యకు బాధ్యులు ఎవరు?

<u>వైఎస్సార్ బ్రాండ్ ఇమేజ్ కి బీటలు...</u>

విజయవాడ మార్చ్ 1 ముఖ్యమంత్రి జగన్ సొంత బాబాయ్ మాజీ మంత్రి వివేకాందందరెడ్డి దారుణ హత్యకు బాధ్యులు ఎవరు అన్నది నిలువెత్తు ప్రశ్న తెలుగు జనాలను ఒక వైపు పట్టి పీడిస్తోంది. మరో వైపు సొంత కుటుంబీకులే ఈ హత్యను మీరంటే మీరు కారకులు అని వేలెత్తి చూపుకుంటూ ఆరోపణలు చేసుకోవడం తెలుగు జనాలను నిశ్చేష్టులను చేస్తోంది. ఒక విధంగా వైఎస్సార్ ఇమేజ్ కే కాదు ఏపీలో అత్యంత ఆదరణ కలిగిన రాజకీయ కుటుంబం ఇలా వీధిన పడి పరువు కూడా తీసుకుంటోంది అన్న చర్చ వస్తోంది. సీబీఐ ఒక వైపు దర్యాప్తు జరుపుతోంది. మరో వైపు దీని మీద ఆరోపణలు ప్రత్యారోపణలు వస్తున్నాయి. దీంతో వైఎస్సార్ ఫ్యామిలీ వారే స్వీయ హననానికే పాల్పడుతున్నారా అన్న చర్చ కూడా వస్తోంది.ఇక్కడ ఒక మాట అయితే వాస్తవం. వైఎస్సార్ ఇమేజ్ అనే మర్రి చెట్టు నీడనే అంతా ఉన్నారు ఒక్కసారి ఆ ఇమేజ్ కి కనుక భంగం వాటిల్లితే ఎంతటి పెద్ద వారికైనా రాజకీయ ఇబ్బందులు తప్పవనే అంటున్నారు. ఒక విధంగా ఇదంతా చూస్తూంటే వైఎస్సార్ కుటుంబానికి రాజకీయంగా తీవ్ర నష్టాన్ని చేకూర్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.ఇక జగన్ కి 151 సీట్లు వచ్చాయి అంటే దాని వెనక ఆయన కృషి పట్టుదలతో పాటు వైఎస్సార్ బ్రాండ్ ఇమేజ్ కూడా చాలా దోహదపడింది అన్నది నిష్టుర సత్యం. అలాంటి ఇమేజ్ కి ఇపుడు వరసగా తూట్లు పడుతోంది. అదీ స్వయంగా వైఎస్సార్ ఫ్యామిలీకి కోట లాంటి కడవలో లోగిలి లాంటి పులివెందులలో.వైఎస్సార్ అంటేనే తెలుగు రాజకీయాల్లో ఒక బ్రాండ్ ఇమేజ్. అది ఏదో ఒక రోజులో వచ్చింది కాదు. నిజానికి వైఎస్సార్ కూడా ఇలాంటి ఇమేజ్ ఏదో తనకు వస్తుందని అనుకుని పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి ఉండరు. ఆయన 1970 తొలి దశకంలో డాక్టర్ విద్యను పూర్తి చేసుకుని ప్రజా వైద్యుడిగా పులివెందులలో ప్రాక్టీస్ చేస్తూ వచ్చారు. ఆయన కంటే తండ్రి రాజారెడ్డికే రాజకీయాల పట్ల అమితాసక్తి. అలా ఇంట్లో ప్రోత్సాహం స్నేహితులు అభిమానుల వత్తిడితో రెడ్డి కాంగ్రెస్ ద్వారా 1978లో అంది వచ్చిన అవకాశాన్ని పుచ్చుకుని ఆయన పులివెందుల నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు.నక ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగానూ పనిచేశారు. అలా యువకుడిగానే కీలకమైన భూమిక రాజకీయాల్లో ఆయనకు దక్కడంతో రెట్టించిన ఉత్సాహంతో అందులో కొనసాగారు అనుకోవాలి. ఆ మీదట కేవలం 33 ఏళ్ళకే పీసీసీ చీఫ్ కావడం నాడు యువ ప్రధాని రాజీవ్ గాంధీ ప్రోత్సాహం ఉండడం సినీ నటుడు కమ్ ముఖ్యమంత్రి ఎన్టీయార్ తో ఢీ అంటే ఢీ కొట్టడం వంటివి వైఎస్సార్ ని రాయలసీమతో పాటు ఏపీలో మంచి లీడర్ ని చేశాయి.ఇక ఆ తరువాత చూస్తే వైఎస్సార్ పోరాట పటిమతోనే ఏ పదవులూ అందుకోకుండా రాజకీయాల్లో మూడు పదుల జీవితాన్ని చూశారు. సొంత పార్టీలో రెబెల్ గా ఉండడం ముక్కుసూటి వైఖరి చెప్పిన మాటకు కట్టుబడడం దాని కోసం ఎంత దూరమైనా వెళ్ళే తెగింపు మొండితనం ఇవన్నీ వైస్సార్ కి బ్రహ్మాండమైన పొలిటికల్ బ్రాండ్ ఇమేజ్ ని తెచ్చి పెట్టాయి.ప్రత్యేకించి కడప గడపలో వైఎస్సార్ ఫ్యామిలీ అంటే దైవ సమానంగా చూసారు. ఆయన పడిన కష్టానికి జనాల నుంచి తరగని ఆదరణ అలా లభించింది అనుకోవాలి. ఇక వైఎస్సార్ ముఖ్యమంత్రి కావాలని అభిమానులే కాదు అనుచరులే కాదురాష్ట్ర ప్రజలు కూడా గట్టిగా కోరుకున్న వైనం కూడా ఒక దశలో కనిపించింది. ఆయన రెండు సార్లు కాంగ్రెస్ సీఎం గా అయిదుంపావు ఎళ్ళు పాలించారు. కేంద్రం మద్దతుతో మంచి కార్యక్రమాలు చేపడుతూ బెస్ట్ సీఎం అనిపించుకున్నారు.నిజానికి అపారమైన ప్రజాదరణ ఉన్న వారు పాలనలో ఫెయిల్ అవుతారు. కానీ వైఎస్సార్ తన కత్తికి రండు వైపుల పదును ఉందని రుజువు చేసుకున్నారు. ఆయన పాలన మీద మోజు అలా ఉంటూండగానే అనూహ్య దుర్ఘటనలో అసువులు బాసారు. ఇక రెండు తెలుగు రాష్ట్రాలలో వైఎస్సార్ కి పెద్ద ఎత్తున అనుచర గణం ఉంది. వారంతా వైఎస్సార్ బ్రాండ్ ఇమేజ్ కి ఆకర్షితులు అయిన వారే.అదే జగన్ కి కూడా రాజకీయ పెట్టుబడిగా మారింది. కడప నుంచి వైఎస్ అన్న ఇంటి పేరుతో ఎవరు వచ్చినా వారికి రాజకీయ సోపానాలు అందించేటంతగా ఆ ఇమేజ్ ఇంధనంగా పనిచేస్తూ పోయింది. జగన్ కాంగ్రెస్ ని లెక్కచేయకుండా బయటకు వచ్చినా బలమైన పార్టీలు ప్రభుత్వాలతో పోరాడినా కర్ణుడికి కవచ కుండలాల మాదిరిగా ఆయనకు సదా రక్షణగా ఉన్నది వైఎస్సార్ బ్రాండ్ ఇమేజ్ మాత్రమే.

# అభిషేకప్రియుడికి పంచామృతాభిషేకం

<u>శివ నామస్మరణతో మార్మోగిన శివాలయాలు</u>

<u>విశేష పూజలు అందుకుంటున్న అభిషేక ప్రియుడు</u>

మంత్రాలయం మహాశివరాత్రి ఆ దేవదేవుడైన పరమేశ్వరునికి ఇష్టమైన రోజు .భక్తితో పత్రమైనా ఫలమైన బిల్వపత్రం అయినా కనీసం జలమైనా భక్తితో సమర్పించి నమస్కరిస్తే అమితానందం పొంది కోరిన కోర్కెలు తీర్చే కల్పతరువు ఆ మహా శివుడు .ఆ మహా శివుని కి ఇష్టమైన రోజు శివరాత్రి .మహాశివరాత్రి రోజు భక్తులు మహా శివునికి విశేష పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటారు. సాలెపురుగు పాము ఏనుగు కూడా మోక్షం ప్రసాదించిన అద్వితీయ అసమాన అభిషేక ప్రియుడు శివుడు . భక్తులు తమ కిష్టమైన రూపంలో ఇష్టమైన రీతిగా ఇష్టం వచ్చినట్లుగా పూజించవచ్చును అని అని భక్తులు ఎలా పూజించినా కూడా ఆనందంగా స్వీకరించి మోక్షాన్ని ప్రసాదించే శాంత స్వభావి ఆ పరమశివుడు. ఆయనకు ఇష్టమైన పూలు బిల్వము పత్రము పండ్లు అభిషేకించినా ఆయన ఆనందం వ్యక్తం చేస్తాడు కనీసం ఏమీ లేకపోయినా కానీ శివలింగంపై ఒక చెంబుడు నీళ్లు పోసి శివార్పణం అంటూ శివ నామస్మరణ చేసిన చాలు అమితానందబరితుడై కోరిన కోరికలు తీర్చే అల్ప సంతోషి , బోలా శంకరుడు శివుడు. మంగళవారం శివరాత్రి సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలలో ఆ పరమశివుడు భక్తుల నుండి విశేష పూజలు అందుకుంటున్నాడు. ఇందులో భాగంగా మంత్రాలయం పాత ఊరిలో వేసిన శ్రీ రామలింగేశ్వర స్వామి కి అర్చకులు జలాభిషేకం పంచామృతాభిషేకం మహా రుద్రాభిషేకం గావించి విశేష అలంకరణ గావించి మంగళ హారతులు సమర్పించారు .పవిత్ర పుణ్యక్షేత్రమైన రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ మఠంలో ఆ మహా రుద్రుడికి పంచామృతాభిషేకం రుద్రాభిషేకం గావించి పూలతో అలంకరించి మంగళహారతులు సమర్పించారు. అలాగే నది ఒడ్డున ఉన్న రామలింగేశ్వర స్వామికి కూడా పూజలు నిర్వహించారు అర్చకులు .అలాగే స్థానిక ఎమ్మెల్యే స్వగ్రామమైన రామాపురం గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి శివాలయం లో కూడా రామలింగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. రెడ్డి సోదరులైన వై సీతారామిరెడ్డి బాలనాగిరెడ్డి కుటుంబ సభ్యులు రామలింగేశ్వర స్వామి దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి శివాలయాలు శివనామస్మరణతో మార్మోగి పోయాయి. శివ స్వాములు, భక్తులు శివరాత్రి రోజు మహా శివుడికి పూజలు నిర్వహించి భజన కార్యక్రమాలు చేపట్టారు. శివ రాత్రి రోజు అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో కూడా పాత ఊరిలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామికి అర్చకులు జలాభిషేకం పంచామృతాభిషేకం మహా రుద్రాభిషేకం గావించింది మహా మంగళ హారతులు సమర్పించారు. తుంగభద్ర నది తీరాన వెలసిన గురుజాల లోని శివాలయంలో మహాశివునికి విశేష పూజలు నిర్వహించారు. నలుమూలల నుండి ప్రజలు గురజాల రామలింగేశ్వరుని దర్శించుకుని పునీతులయ్యారు. మంగళవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు అన్నీ ఓం నమఃశ్శివాయ అను పంచాక్షరి నామంతో మార్మోగి పోయాయి. ప్రజలందరూ భక్తితో శివునికి పూలు పండ్లు పత్రము సమర్పించి అభిషేకించి మొక్కులు తీర్చుకున్నారు.

# ముందుకు సాగని ఈ నామ్

నల్గొండ, మార్చి 1, (న్యూస్ పల్స్)రైతులు పండించిన పంటలు దేశంలో ఎక్కడైనా అమ్ముకునే వీలును కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం 14 ఏప్రిల్?2016 లో ఈ?-నామ్ ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో ఉన్న 180 వ్యవసాయ మార్కెట్ లలో 44 మార్కెట్లను ఇందుకు ఎంపిక చేశారు. అనంతరం మరో 13 మార్కెట్లకు విస్తరించారు. ఈ మార్కెట్లలో రైతులు వారి పంటను ఆన్?లైన్?ట్రేడింగ్?ద్వారా దేశంలో ఏ వ్యాపారికైనా అమ్ముకునే అవకాశం ఉంటుంది. వ్యాపారులు ఆన్‌లైన్‌లో చూసి వారికి నచ్చిన సరుకును కొనుగోలు చేయవచ్చు. సరుకు నాణ్యంగా ఉంటే వ్యాపారులు పోటీపడి ఎక్కువ రేటు చెల్లిస్తారు. రైతులు సైతం ఎప్పటికప్పుడు ఇతర మార్కెట్లలోని పంట ఉత్పత్తుల ధరల సమాచారాన్ని తెలుసుకోవచ్చు. ఈ?నామ్ ప్రారంభమై ఆరేండ్లు కావస్తున్నా నేటికీ రాష్ట్రంలోని ఏ మార్కెట్లో కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. ఉత్తర తెలంగాణలో పసుపు, సోయా, మొక్కజొన్న, వరి, జొన్న పంటలను ఎక్కువగా సాగు చేస్తారు. ఇందులో పసుపు, సోయాకు జాతీయ స్థాయి మార్కెట్‌అవసరం. దేశంలోని ఇతర ప్రాంతాల్లో పసుపు, అలాగే సోయా ఉత్పత్తులను ఎక్కువగా వినియోగిస్తుంటారు. దేశంలో సుమారు 25 శాతానికి పైగా పసుపు జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలో పండుతుంది. దీనికి ఇక్కడ ధర రాకుంటే రైతులు మహారాష్ట్రలోని సాంగ్లీ మార్కెట్‌కు తీసుకువెళుతున్నారు. ఈ?నామ్ విధానం మార్కెట్లలో పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో మార్కెట్లో స్థానిక వ్యాపారులు సిండికేట్ అయ్యి ముందు అనుకున్న ధరను ఆన్?లైన్?లో బిడ్డింగ్ చేస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అసలు ధరకు ఎసరు వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఈ?నామ్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు జరగాలంటే ముందుగా మార్కెట్లలో క్వాలిటీ చెకింగ్ ల్యాబ్ లు ఏర్పాటు చేయాలి. కానీ నేటికీ ఎక్కడా అలాంటి ల్యాబ్ లు ఏర్పాటు చేయలేదు. రాష్ట్ర, దేశవ్యాప్తంగా మార్కెట్లకు ఈ?నామ్ లింక్?కాకపోవడానికి ఇదొక కారణమని మార్కెటింగ్ ఆఫీసర్లు చెబుతున్నారు.మార్కెట్‌లోకి రైతులు వ్యవసాయ ఉత్పత్తులను తీసుకురాగానే గేట్‌ఎంట్రీలోనే రైతు వివరాలు, సరుకుల వెయిట్, ఏ కమిషన్ ఏజెంట్ వద్దకు తీసుకుని వెళుతున్నాడో తెలుసుకుని ఒక ఐడీ ఇస్తారు. ఆ ఐడీని సరుకులపై ఉంచుతారు. ఆ వివరాలను మార్కెట్ సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. రైతులు తీసుకొచ్చిన సరుకుల ఐడీతో ఈ?-బిడ్డింగ్ నిర్వహిస్తారు. అందులో ఎవరు ఎక్కువ రేటు కోట్?చేశారన్నది ఆన్‌లైన్‌లో వెంటనే తెలిసిపోతుంది. ఆ ధర రైతుకు నచ్చితే మార్కెట్ సిబ్బంది క్రయవిక్రయాలు కొనసాగిస్తారు. అందుకు సరిపడా మార్కెట్‌చార్జీలు రైతు చెల్లించాల్సి ఉంటుంది. ఈ విధానంలో రైతులు, కొనుగోలుదారుల మధ్య మార్కెటింగ్‌శాఖ అనుసంధానకర్తగా పని చేస్తుంది. జగిత్యాల జిల్లా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ లో ఆరేండ్ల క్రితం ఈ?నామ్(నేషనల్?అగ్రికల్చర్?మార్కెట్)? షురూ చేశారు. మార్కెట్ ఆఫీస్ లో క్యాబిన్లు ఏర్పాటు చేసి కంప్యూటర్లు బిగించారు.

## చంద్రబాబు.. కేవీపీ మధ్య రహస్య సంభాషణ..సర్వత్రా చర్చ



అమరావతి మార్చ్ 1 తూర్పు – పడమర.. ఉప్పు – నిప్పులు కలిసిపోవటం సాధ్యం కాదు. కానీ..రాజకీయాల్లో అలాంటి తీరుతో ఉన్న రాజకీయ నేతల మధ్య మాత్రం కలిసిపోవటం కనిపిస్తుంటుంది. మాటలు మాట్లాడుకోవటానికి కూడా ఇష్టపడని నేతలు.. అందుకు భిన్నంగా ఒకరికొకరు మాట్లాడుకోవటమే కాదు.. కాసేపు రహస్య సంభాషణ జరిపిన వైనం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.ప్రధాన మీడియాలో పెద్దగా ఫోకస్ కాని ఈ ఉదంతం సోషల్ మీడియాలోనూ.. వాట్సాప్ గ్రూపుల్లోనూ చక్కర్లు కొడుతోంది. రాజకీయ దురంధుడు.. ఏపీ రాజకీయాల్లో పెద్దాయనగా అందరూ పిలిచుకునే మాజీ రాజ్యసభ సభ్యుడు యడ్లపాటి వెంకట్రావు తన 104 ఏళ్ల వయసులో కన్నుమూయటం తెలిసిందే.సోమవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారన్న విషయం తెలిసినంతనే టీడీపీ అధినేత చంద్రబాబు ఆయన కుమార్తె ఇంటికి వెళ్లారు. యడ్లపాటికి నివాళులు అర్పించారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇక్కడే అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. యడ్లపాటిని పరామర్శించిన సందర్భంలో అక్కడే దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆత్మగా చెప్పే కేవీపీ రామచంద్రరావు ఉండటం ఒక ఎత్తు అయితే.. బయటకు వచ్చిన వారిద్దరు.. మిగిలిన నేతలకు దూరంగా కాసేపు మాట్లాడుకోవటం గమనార్హం.రాష్ట్ర విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబును ఉద్దేశించి కేవీపీ తరచూ లేఖాస్త్రాలు సంధించేవారు. ప్రత్యేక హోదా సాధన విషయంతో పాటు పోలవరం ప్రాజెక్టు గురించి ఆయన తరచూ ప్రశ్నల్ని సంధించేవారు.ఇక.. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేవీపీని ఉద్దేశించి చంద్రబాబు.. 'రాజ్యాంగేతర శక్తి'గా అభివర్ణించటం తెలిసిందే. ఈ ఇద్దరి మధ్య మాటలు పెద్దగా ఉండవని రాజకీయ వర్గాలు చెబుతుంటాయి. అలాంటి ఈ ఇద్దరు కలవటం.. ఒక చోటకు చేరి మాట్లాడుకోవటం ఆసక్తికరంగా మారింది.వారి తాజా చర్చల్లో ఏపీ రాజకీయ పరిణామాలు.. వైఎస్ వివేకా హత్య కేసు.. బయటకు వస్తున్న పలువురి వాంగ్మూలాలు.. జాతీయ రాజకీయాల వైపు కేసీఆర్ వేస్తున్న అడుగులు లాంటి అంశాలు చర్చకు వచ్చినట్లుగా చెబుతున్నారు. రాజకీయాల్లో ఏదైనా సాధ్యమనే దానికి తాజా భేటీ నిలువెత్తు నిదర్శనంగా అభివర్ణిస్తున్నారు. ఏమైనా.. చంద్రబాబు – కేవీపీ భేటీ ఎలాంటి రాజకీయ పరిణామాలకు దారి తీస్తుందో చూడాలి.

## భక్తుల సందడితో శ్రీశైలం..

<u>మల్లన్న దర్శనానికి మూడు లక్షల మంది రాక</u>

<u>శివన్నామస్మరణతో మారుమోగుతున్న శ్రీగిరులు</u>

శ్రీశైలం మహాశివరాత్రి తెల్లవారుజామునుంచి శివన్నామస్మరణతో శ్రీగిరులు మారు మ్రోగుతున్నాయి. మంగళవారం శ్రీశైలం కు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఓవైపు వాహనాలలో భక్తులు భారీగా తరలి వస్తుండగా, మరోవైపు కాలినడకన భారీగా శివ భక్తులు శ్రీశైలం చేరుకుంటున్నారు. ఈ క్రమంలో శ్రీశైలంలో భక్తిమార్గం ఉపొంగుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర భక్తులతో శ్రీశైలంలో సందడి నెలకొంది.తమ ఇష్టదైవం లైన భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారలనుదర్శించుకుంటున్నారు. శివ భక్తులు వందలాదిమంది కాలినడకన వస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీశైలం ప్రధాన ఆలయ పరిసరాలు, దారులన్నీ భక్తులతో కిటకిట లాడుతున్నాయి. వేకువ జాము నుంచే భక్తులు పాతాళగంగలో స్నానాలు చేసి క్యూలైన్లలో బారులు తీరుతున్నారు. ఆన్లైన్ లో టికెట్లు పొందిన భక్తులు, ప్రత్యేక కంకణాలతో కాలినడకతో వచ్చే వారితో, దీక్షాపరులతో దర్శన కూలైన్లు జనం కిటకిటలాడుతున్నాయి. మహా శివరాత్రి నేపథ్యంలో ఇప్పటికే శ్రీశైలంలో దాదాపు 3 లక్షల మందికి పైగా భక్తులు తరలి వచ్చి ఉంటారని ఆలయ అధికారులు అంచనా వేసారు. . వసతిగృహాల తో పాటు శ్రీశైలం లో వివిధ ప్రాంతాల్లో ఆలయ అధికారులు టెంట్లు ఏర్పాటుచేసారు. వాటి కింద భక్తులు సేద తీరుతున్నారు.

## కోటిపల్లిలో మహాశివరాత్రి వేడుకలు

రామచంద్రపురం మహాశివరాత్రి పురస్కరించుకుని కోటిపల్లి శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి వారి ఆలయం, ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కోటిపల్లి లో భక్తులు తెల్లవారుజామున నుంచి గౌతమి గోదావరి లో స్నానాలు ఆచరించి ఛాయా సోమేశ్వర స్వామి ని దర్శించుకున్నారు. ద్రాక్షారామ లో వేలాదిమంది భక్తులు శ్రీ మాణి క్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలు శివన్నామస్మరణతో మారుమ్రోగాయి. రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ సతీసమేతంగా ద్రాక్షారామ, కోటిపల్లి ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు

## విశాఖ సాగరతీరంలో శివరాత్రి పూజలు

విశాఖపట్నం మహాశివరాత్రి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే మహాశువుడ్ని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు.ప్రతీ ఏటా వైభవంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సుబ్బరామిరెడ్డి పూజలు ఈ సారి కూడా వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు హాజరై అభిషేకం నిర్వహించారు.ఆర్కేబీచ్ వద్ద ఏర్పాటు చేసిన కోటి లింగాల నమూనా శివభక్తులను ఆకర్షిస్తోంది.శివలింగానికి కుంభాభిషేకంలో పాల్గొనేందుకు తరలి వచ్చిన భక్తులతో సాగరతీరం శివనామస్మరణతో మార్మోగింది.మరోవైపు మహాశివరాత్రి పురస్కరించుకొని భక్తులతో శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శివోహం... శివోహం...

విజయవాడ, హైద్రాబాద్, మార్చి 1, (న్యూస్ పల్స్)మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శైవ క్షేత్రాల్లో, శివాలయాల్లో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అమరావతిలోని అమరేశ్వరాలయం శైవక్షేత్రం మహాశివరాత్రి నాడు ఆధ్యాత్మిక శోభతో అలరారుతుంది. మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకపూజలు ను నిర్వహిస్తున్నారు. తెల్లవారుజాము నుండి పవిత్ర కృష్ణానదీ తీరాన భక్తుల స్నానమాచరిస్తున్నారు. బాలాచాముండికా సమేత అమరేశ్వరున్నీ దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.కర్నూలు జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం ఆధ్యాత్మిక శోభను సంఘటించుకుంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మల్లన్న క్షేత్రం భక్తజన సంద్రమైంది. తెలుగు రాష్ట్రాల నుంచే కాదు..దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భారీ సంఖ్యలో శివయ్య భక్తులు పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి.. ఆదిదంపతులైన భ్రమరాంబామల్లికార్జున స్వామిని దర్శించున్నారు. తెల్లవారు జామునుంచే అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సాయంకాలం స్వామి అమ్మవార్ల నందివాహన సేవను నిర్వహించనున్నారు. రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, స్వామివారికి తలపాగలంకరణ చేయనున్నారు. రాత్రి 12 గంటలకు పార్వతి పరమేశ్వరుల మహాశివరాత్రి బ్రహ్మోత్సవ కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణలోని శైవ క్షేత్రాలతో పాటు, శివయ్య ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శైవ క్షేత్రాల్లో భక్తులు పోటెత్తారు. వేయి స్తంభాల రుద్రేశ్వరాలయం, కాళేశ్వరం, రామప్ప, సిద్దేశ్వరాలయంలో తెల్లవారుజము నుండే ప్రత్యేక పూజలు, అభిషేకాలని నిర్వహిస్తున్నారు.

తిరుపతి శ్రీ శ్రీ శ్రీ ఓంకార జ్యోతి లింగేశ్వర స్వామి దేవాలయం వెదళ్ళ చెరువు గ్రామం రేణిగుంట మండలం మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. 30 అడుగుల మహా శివలింగానికి పాలాభిషేకం జరుగుతోంది. ఉదయం 10 గంటలకు శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని బోలా శంకరుడు ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆలయ ధర్మకర్త కృష్ణయ్య స్వామి చంద్రశేఖర్ స్వామి సురా రఘునాధరెడ్డి ఆంజనేయులు కొండే చంగారెడ్డి విజయ్ కుమార్ రెడ్డి తొండము నాటి సుబ్రహ్మణ్యం రెడ్డి భాను ప్రకాష్ గోపాల్ రెడ్డి చంద్రారెడ్డి విమల నిర్మల శ్రీదేవి అమరావతి అమ్మ పాల్గొన్నారు

కాళహస్తి

శ్రీ కాళహస్తి దేవస్థానంలొ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఘనంగా కొనసాగుతున్నాయి. భక్తులు గురుదక్షిణామూర్తివద్ద శివతత్వం వింటూ ధ్యానం ఆచరించారు. శివనామమాలలు ధరించిన భక్తజనసందోహంతో కిటకిటలు లాడింది. గత ఏడాది శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చొరవతో శివయ్య మాలధారణ వేశామని, శివయ్యమాలధారణ వేయడంతో తమకు తమకుటుంబసభ్యులకు శివయ్య కృపా కటాక్షాలు కలగాలని కోరుకున్నారు.శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..శివమాలధరించిన శైవభక్తులకు శివమాలతత్వాన్ని వివరించారు శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో పనిచేస్తున్న సిబ్బంది మరియు భక్తజనం శివమాలను ధరించి శివతత్వాన్ని చాటిచెప్పాలని ఆయన భక్తజనానికి తెలియజేశారు

విశాఖ శారదపీఠంలో

అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానాన్ని ప్రసాదించే పర్వదినమే శివరాత్రి అని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి అన్నారు. శివరాత్రి రోజున సినిమాలు, షికార్లు పక్కనపెట్టి పరమశివుని ఆరాధించాలని భక్తులకు సూచించారు.పరమేశ్వరుని ఆరాధిస్తే శివ సాన్నిధ్యాన్ని పొందవచ్చన్నారు. అలాగే ఏడాదిపాటు శివుడిని ఆరాధించిన ఫలితం ఒక్క శివరాత్రి రోజు చేసిన పూజల వల్ల దక్కుతుందని చెప్పారు. విశాఖ తీరంలో మాజీ ఎంపీ టీ. సుబ్బిరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కుంభాభిషేకం కార్యక్రమానికి హాజరైన విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు అభిషేకం నిర్వహించారు

కొవ్వూరులో

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు లో శివ నామస్మరణతో పవిత్ర గోష్పాద క్షేత్రం మార్మోగింది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పవిత్ర గోదావరి నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత సుందరేశ్వర స్వామినీ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుంటే పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు

సోమారామం

పశ్చిమగోదావరి జిల్లాలోని సోమారామం శైవక్షేత్రం మహాశివరాత్రి నాడు ఆధ్యాత్మిక శోభతో అలరారుతుంది. మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకపూజలు ను నిర్వహిస్తున్నారు. తెల్లవారుజాము నుండి గోదావరి నవీ తీరాన భక్తుల స్నానమాచరిస్తున్నారు. చంద్రుడు ప్రతిష్టించిన సోమారాముడ్ని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.

క్షణ ముక్తేశ్వర ఆలయంలో

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తూర్పు గోదావరి జిల్లా అయినవిల్లి మండలం ముక్తేశ్వరంలో ముక్తి కాంత సమేత క్షణ ముక్తేశ్వర స్వామి ఆలయానికి వేలాదిమంది భక్తులు తరలివచ్చి క్యూ లైన్ లో స్వామివారిని దర్శించుకొంటున్నారు. గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, పితృదేవతలను తలుస్తూ.. పిండ ప్రదానాలు చేశారు. ఆ పరమశివుడికి వేద పండితులు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఇఒ తారకేశ్వరరావు, ఎస్ఐ నాగేశ్వరరావు ఆద్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు..

కుమార రామం

తూర్పు గోదావరి జిల్లలో పంచారామక్షేత్రం అయినటువంటి శ్రీ కుమారారామ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు భక్తులందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ వివిధ మార్గల నుండి స్వామివారి దర్శనం కల్పించారు

# పచ్చకామెర్లు త్వరగా తగ్గాలంటే ఈ ఆహారపు అలవాటును అలవర్చుకోవాలి




కామెర్లు ఎవరికైనా వచ్చే వ్యాధి. ఇది నవజాత శిశువులలో చాలా సాధారణం కానీ పెద్దలను మినహాయించదు. కామెర్లు రావడానికి చాలా కారణాలున్నాయి. ఇది కాలేయం యొక్క వాపు లేదా పిత్తాన్ని అడ్డుకోవడం వల్ల సంభవించవచ్చు. మన కాలేయం మనం ఏది తిన్నా, త్రాగినా ప్రాసెస్ చేస్తుంది. ఈ దశలో శరీరంలోని వ్యర్థాలను, టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది. కానీ కొన్నిసార్లు కలుషిత ఆహారం మరియు నీటి కారణంగా కాలేయ పనితీరు దెబ్బతింటుంది. ఇది రక్తంలో బిలిరుబిన్ అనే వ్యర్థాలు పేరుకుపోవడానికి దారితీస్తుంది, ఇది కామెర్లు కలిగిస్తుంది.లక్షణాలు జ్వరం, అలసట మరియు చర్మం లేదా కళ్ళు పసుపు రంగులోకి మారవచ్చు. శరీరం చాలా బలహీనంగా మారుతుంది మరియు ఇతర వ్యాధులకు గురవుతుంది. ఈ సమయంలో, రోగికి పూర్తి బెడ్ రెస్ట్ అవసరం. అలాగే మొదటి కొన్ని రోజులు లిక్విడ్ డైట్ పాటించాలి. సాధారణంగా, వ్యాధి యొక్క వివిధ లక్షణాల చికిత్సకు మందులు సూచించబడతాయి, కానీ కాలేయం యొక్క సరైన పనితీరు కోసం, మీరు కఠినమైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించాలి. కామెర్లు త్వరగా పోవడానికి మీరు తినవలసిన కొన్ని ఆహారాలు ఇక్కడ ఉన్నాయి.సూప్చాలా సార్లు మనం అనారోగ్యంగా ఉన్నప్పుడు, ఏదైనా ఘనమైన ఆహారం తినాలని అనిపించదు. ముఖ్యంగా కామెర్లు ఉన్నప్పుడు ఎక్కువగా ద్రవాలు తాగడం మంచిది. సూప్లు రుచికరమైనవి కానీ కడుపు నింపడం సులభం. ఇది ఖచ్చితంగా మీ రోజువారీ ఆహారంలో చేర్చబడుతుంది. వాటిలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి కానీ మీ శరీరానికి మంచి పోషకాలను అందిస్తాయి.సమంత తినే బ్రేక్ ఫాస్ట్ ఏంటి? అదెలా ప్రిపేర్ చేయాలో చూసెయ్యండి.. సమంత తినే బ్రేక్ ఫాస్ట్ ఏంటి? అదెలా ప్రిపేర్ చేయాలో చూసెయ్యండి...పండ్లు మరియు కూరగాయల రసాలుకామెర్లు వచ్చినప్పుడు పోషక విలువలున్న రసాలను తాగడం మంచిది. అటువంటి అనారోగ్య సమయంలో మన జీర్ణవ్యవస్థకు కొంత విశ్రాంతి అవసరం, కాబట్టి సంక్లిష్టమైన ఆహారాన్ని నివారించడం మంచిది. నారింజ, బెర్రీలు, బొప్పాయి మరియు యాపిల్స్ వంటి పండ్లలో ఆరోగ్యకరమైన జీర్ణక్రియ ఎంజైములు మరియు విటమిన్లు సి, కె మరియు బి ఉంటాయి. అరటిపండ్లు, బ్రోకలీ మరియు క్యారెట్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది.మీరు తరచుగా మూత్ర విసర్జన చేస్తున్నారా? నిర్లక్ష్యం చేయవద్దు..వెంటనే డాక్టర్ వద్దకు వెళ్ళండిమీరు తరచుగా మూత్ర విసర్జన చేస్తున్నారా? నిర్లక్ష్యం చేయవద్దు..వెంటనే డాక్టర్ వద్దకు వెళ్ళండినీరు పుష్కలంగా త్రాగాలిరికవరీ ప్రక్రియలో మొదటి మరియు అతి ముఖ్యమైన దశ పుష్కలంగా నీరు త్రాగటం. నీరు మిమ్మల్ని హైడ్రేటెడ్గా ఉంచడమే కాకుండా శరీరంలోని టాక్సిన్స్ను బయటకు పంపడంలో సహాయపడుతుంది. పగటిపూట నీరు ఎక్కువగా తాగడం మంచిది. మీరు కొన్ని నిమ్మకాయ, పుదీనా మరియు దోసకాయతో కూడా నీటిని తయారు చేసుకోవచ్చు. రోజంతా ఈ నీటిని తాగడం వల్ల మీ ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతుంది మరియు బలహీనతను నయం చేస్తుంది.హెచ్చరిక! రోజూ ఇంతకంటే ఎక్కువ కోడిగుడ్లు తినేవారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ!హెచ్చరిక! రోజూ ఇంతకంటే ఎక్కువ కోడిగుడ్లు తినేవారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ!ప్రొటీన్లుకండరాలను నిర్మించడంలో మరియు కణజాలాలను బాగు చేయడంలో ప్రోటీన్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఏ పరిస్థితిలోనైనా ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారం సిఫార్సు చేయబడింది, ఎందుకంటే ఇది శరీర కణాలను సరిచేయడమే కాకుండా కొత్త వాటి ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. అవి శరీరానికి శక్తిని ఇస్తాయి మరియు తద్వారా దెబ్బతిన్న అవయవాలను నయం చేయడంలో సహాయపడతాయి. అవి కాలేయ పునరుత్పత్తికి అవసరమైన అమైనో ఆమ్లాలకు మంచి మూలం. ఈ ఆహారం కామెర్లు నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. గింజలు, చిక్కుళ్ళు, లీన్ మాంసం మరియు చీజ్ చాలా తినండి.కొబ్బరి నీరు కొబ్బరి నీళ్లలో కాలేయానికి మేలు చేసే అనేక పోషకాలు ఉన్నాయి. ఇది మీ శరీరం ఫ్రీ రాడికల్స్తో పోరాడటానికి సహాయపడే యాంటీఆక్సిడెంట్ల యొక్క మంచి మూలం. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా కామెర్లు పునరావృతం కాకుండా నిరోధిస్తుంది. ఇది హైడ్రేట్ చేస్తుంది మరియు సరైన ద్రవ సమతుల్యతను నిర్వహించడానికి సహాయపడుతుంది.ఫైబర్స్ మీ ఆహారంలో కొవ్వులో కరిగే ఫైబర్ను చేర్చడానికి ప్రయత్నించండి, ఎందుకంటే అవి సులభంగా జీర్ణమవుతాయి మరియు ఎక్కువ శక్తిని వినియోగించవు. ఆహారంలో ఫైబర్ మొత్తాన్ని పెంచడం వల్ల హానికరమైన టాక్సిన్లను బయటకు పంపి కాలేయం మొత్తం పనితీరును మెరుగుపరుస్తుంది. బాదం, బెర్రీలు, బ్రౌన్ రైస్ మరియు వోట్స్ వంటి తృణధాన్యాలు అధికంగా ఉండే అధిక ఫైబర్ ఆహారం మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది, ప్రేగు కదలికలను నియంత్రిస్తుంది మరియు కాలేయంలో పిత్త అభివృద్ధిని మెరుగుపరుస్తుంది.కార్బోహైడ్రేట్లు కార్బోహైడ్రేట్లు శక్తికి మూల వనరు. ఆహారంలో చిన్న మొత్తంలో బియ్యం మరియు ధాన్యాలు చేర్చడం వల్ల మీ జీవక్రియ పెరుగుతుంది. కార్బోహైడ్రేట్లను అతిగా తినవద్దు, ఎందుకంటే అవి అధిక గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి, ఇది జీర్ణం కావడానికి సమయం పడుతుంది.

# పవన్ కల్యాణ్ .. ప్రభాస్ .. మధ్యలో శర్వా




కొన్ని సినిమాలకు అన్నీ కరెక్ట్ గా కుదిరిపోతాయి. కానీ రిలీజ్ టైమ్ మాత్రం సెట్టవ్వదు. దాంతో వాటి ఫలితం తారుమారవుతుంటుంది. అందుకే కథ కథనాలు ఎంత కొత్తగా వున్నామేకర్స్ మాత్రం రిలీజ్ కోసం పర్ఫెక్ట్ టైమింగ్ ని కోరుకుంటారు. అలా పర్ఫెక్ట్ టైమింగ్ కుదిరాకే ఆయా చిత్రాలని రిలీజ్ చేస్తుంటారు. అయితే ఓ సినిమాని మాత్రం మేకర్స్ అందుకు భిన్నంగా విడుదల చేస్తున్నారు. పరిస్థితుల కారణంగా మేకర్స్ కి మరో ఆప్షన్ లేకపోవడంతో విపత్కర పరిస్థితుల్లో తమ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. అదే 'ఆడవాళ్లు మీకు జోహార్లు'. శర్వానంద్ హీరోగా నటించారు. గత కొంత కాలంగా విభిన్నమైన చిత్రాల్లో నటిస్తున్నారు. కొత్త కథలని ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. ఆయన సినిమాలంటే ఫ్యామిలీ ప్రేక్షకులతో పాటు యూత్ కూడా ప్రత్యేక ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే గత కొంత కాలంగా కొత్త పంథాలో సినిమాలు చేస్తున్న శర్వాకు చేతు అనుభవాలే ఎదురవుతున్నాయి. 'మహాను భావుడు' చిత్రం తరువాత శర్వా ఆ స్థాయి సక్సెస్ ని సొంతం ఏసుకుని చాలా ఏళ్లవుతోంది.ఇమేజ్ కి దూరంగా శర్వా చేసిన కొత్త కథలు నిరాశని కలిగించాయి. ఆశించిన స్థాయిలో కెరీర్ కి ఉపయోగపడలేకపోయాయి. దీంతో ఆలోచనలో పడిన శర్వానంద్ ఈ సారి ఫ్యామిలీ ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేయడానికి 'ఆడవాళ్లు మీకు జోహార్లు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. మార్చి 4న ఈ చిత్రం భారీ స్థాయిలో రిలీజ్ కాబోఎతోంది. శర్వాకు ఈ మూవీ హిట్ చాలా అవసరం. క్రేజీ హీరోయిన్ రష్మిక మందన్న హీరోయిన్ గా నటించిన ఈ చిత్రాన్ని కిషోర్ తిరుమల తెరకెక్కించారు. ఇప్పటికే బయటికి వచ్చాన టాక్ ని బట్టి ఈ మూవీలో శర్వానంద్ సూపర్ గా నటించారట.ఆయన క్యారెక్ట్ సినిమాకు ప్రధాన హైలైట్ గా నిలుస్తుందని ఇన్ సైడ్ టాక్. ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా ఆదివారం విడుదల చేసిన థియేట్రికల్ ట్రైలర్ ఈ విషయాన్ని స్పష్టం చేసింది కూడా. సినిమా టాక్ బాగుంది. ట్రైలర్ మరింత బాగుంది. కానీ రిలీజ్ టిమింగ్ మాత్రం కరెక్ట్ గా లేదనే వాదన ఇప్పుడు ఫిల్మ్ సర్కిల్స్ లో హాట్ టాపిక్ గా మారింది. 'భీమ్లానాయక్' రిలీజ్ తరువాత థియేటర్లు చాలా వరకు ఫుల్ అయిపోయాయి. దీంతో శర్వా చిత్రానికి భారీ స్థాయిలో థియేటర్లు లభించని పరిస్థితి.అంతే కాకుండా మార్చి 4న ఈ మూవీని రిలీజ్ చేస్తున్నారు. మరో 7 డేస్ తరువాత ప్రభాస్ 'రాధేశ్యామ్' రాబోతోంది. ఆ తరువాత 'ఆడవాళ్లు మీకు జోహార్లు' కు మరిన్ని థియేటర్లు తక్కుతాయి. ఏది చేసినా ఈ 7 రోజులు మాత్రమే శర్వాకు మిగిలాయి. ఈ ఏడు రోజుల్లో లిమిటెడ్ థియేటర్లలో విడుదల కావడం నిజంగా శర్వా దురదృష్టమే అంటున్నారు. ఈ టైమ్ తప్పితే శర్వా వరుసగా భారీ చిత్రాలతో పోటీపడాల్సిన పరిస్థితి. దీంతో చేసేది లేక భీమ్లా కు రాధేశ్యామ్ కు మధ్యలో రిలీజ్ చేస్తుండటం తో అంతా గుడ్ మూవీ బట్ రాంగ్ టైమింగ్ అని వాపోతున్నారట.

# పవన్ సంగతి సరే.. ప్రభాస్ ని అయినా సపోర్ట్ చేస్తారా?

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా సంచలనం 'భీమ్లానాయక్'. భారీ అంచనాల మధ్య ఈ శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం రికార్డుల మోత మోగిస్తోంది. బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామిని సృష్టిస్తోంది. మలయాళ సూపర్ హిట్ ఫిల్మ్ అయ్యప్పనుమ్ కోషియుమ్' ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం వసూళ్ల పరంగా రికార్డులు సృష్టిస్తుండటంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. అయితే ఏపీ టికెట్ ల వివాదానికి పరిష్కారం లభించి ఈ చిత్రానికి బెనిఫిట్ షోలతో పాటు టికెట్ రేటు పెంచుకునే వెసులు బాటుని కలిగించి వుంటే సినిమా కలెక్షన్స్ మరో రేంజ్ లో వుండువని ఇప్పటికే చర్చ జరుగుతోంది.ఇదిలా వుంటే ఈ మూవీ తరువాత థియేటర్లలోకి వస్తున్న భారీ చిత్రం 'రాధేశ్యామ్'. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా




నటించిన ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. యువీ క్రియేషన్స్ టీ సిరీస్ సంస్థలు అత్యంత భారీ స్థాయిలో ఐదు భాషల్లో రీజ్ చేయబోతున్నాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ మార్చి 11న భారీ స్థాయిలో విడుదల కాబోతోంది. రెబల్ స్టార్ కృష్ణంరాజు భాగ్యశ్రీ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఓ విజువల్ వండర్ గా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినివ్వబోతోంది. ఈ నేపథ్యంలో ఏపీ టికెట్ జీవో ఆసక్తికరంగా మారింది. ఇటీవల టికెట్ రేట్లు పెంచుకునే విధంగా వెలసులు బాటు కల్పించాలని కోరుతూ ఇండస్ట్రీకి చెందిన చిరంజీవి - ప్రభాస్ - మహేష్ బాబు - రాజమౌళి - కొరటలా శివ తదితరులు ఏపీ ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా భేటీ అయిన విషయం తెలిసిందే. కానీ దీనిపై ప్రభుత్వం నుంచి ఇంత వరకు జీవో జారీ కాలేదు. పవన్ కల్యాణ్ 'భీమ్లానాయక్' రిలీజ్ ముందైనా ఈ జీవో వస్తుందని అంతా ఎదురుచూశారు. కానీ అది జరగలేదు.మరి ప్రభాస్ సినిమా 'రాధేశ్యామ్' విడుదలకు ముందైనా ఏపీ ప్రభుత్వం సవరించిన టికెట్ ధరలకు సంబంధించిన జీవోని విడుదల చేస్తుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మార్చి 11న 'రాధేశ్యామ్' విడుదల కాబోతోంది. దీనికి ముందు ఏపీ ప్రభుత్వం జీవోని విడుదల చేస్తుందంటూ వార్తలు వినిపిస్తున్నాయి. అలా జరగని పక్షంలో భారీ బడ్జెట్ తో నిర్మించిన 'రాధేశ్యామ్' నష్టాలని చవిచూడాల్సి వస్తుందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.ఇంతకు ముందు జరిగిన మీటింగ్ అనంతరం ఏపీ ప్రభుత్వం భారీ చిత్రాలకు అది కూడా వంద కోట్లు మించి బడ్జెట్ తో నిర్మించిన చిత్రాలకు రెండు వారాల పాటు టికెట్ రేట్లు పెంచుకునే వెసులు బాటుని కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# రామారావు బ్యాడ్ సెలక్షన్.. కాస్త చూసుకోవలి కదా సర్




రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా నిరాశ పర్చినా కూడా కొత్త దర్శకుడు శరత్ మండవ దర్శకత్వంలో రూపొందుతున్న రామారావు ఆన్ డ్యూటీ సినిమా తో రవితేజ ఖచ్చితంగా హిట్ కొట్టేలా ఉన్నాడు అంటూ అభిమానులు చాలా నమ్మకంతో వెయిట్ చేస్తున్నారు. భారీ అంచనాల నడుమ రూపొందిన ఈ సినిమాకు సంబంధించిన విడుదల హడావుడి మొదలయ్యింది.ఏప్రిల్ లో ఈ సినిమా విడుదల చేయబోతున్నట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. అతి త్వరలోనే విడుదల తేదీ పై స్పష్టత ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ సమయంలో ఈ సినిమా నాన్ థియేట్రికల్ బిజినెస్ ను క్లోజ్ చేసే పనిలో ఉన్నారు. తాజాగా రామారావు ఆన్ డ్యూటీ ని సోనీ లివ్ ఓటీటీకి డిజిటల్ స్ట్రీమింగ్ కోసం ఇచ్చేశాం అంటూ యూనిట్ సభ్యులు ప్రకటించారు.సోనీ లివ్ కు ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను ఇవ్వడం పట్ల అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉత్తరాదిన మంచి ఆధరణ దక్కించుకున్న సోనీలివ్ కు తెలుగు లో ఎక్కువ శాతం మార్కెట్ లేదు. అయినా కూడా రామారావు ఆన్ డ్యూటీ ని ఆ ఓటీటీకి ఇవ్వడం పట్ల అభిమానులు ఒకింత నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. అమెజాన్.. ఆహా.. హాట్ స్టార్ వంటి ఓటీటీ ప్లాట్ ఫామ్స్ ఉండగా కొత్త సోనీ వారికే ఎందుకు అంటూ అభిమానులు ప్రశ్నిస్తున్నారు.తెలుగులో సోనీ లివ్ కు తక్కువ మంది ఖాతాదారులు ఉన్నారు. రవితేజ సినిమా ను ఎంత మంది చూస్తారు అనేది అనుమానమే. సోనీ లివ్ మాత్రం ఈ సినిమాతో అయినా తమ ఖాతాదారులను పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే కొన్ని మంచి చిన్న సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చిన సోనీ లివ్ వారు ఈ సినిమా తో జనాల్లోకి మరింతగా వెళ్లే అవకాశం ఉందని నమ్మకం పెట్టుకున్నారు.ఆసక్తిగా ఎదురు చూస్తున్న రామారావు ఆన్ డ్యూటీ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ ఓటీటీ సెలక్షన్ విషయంలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అయినా థియేటర్ రిలీజ్ తర్వాత ఏ ఓటీటీ లో స్ట్రీమింగ్ అయితే ఏంటీ అన్నట్లుగా కొందరు అభిమానులు కామెంట్ చేస్తున్నారు. రవితేజ ఓటీటీ స్ట్రీమింగ్ విషయంలో కాస్త చూసుకోవాలి కదా అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు.

# రోహిత్ శర్మకు ఏమైంది..? ట్విట్టర్ అకౌంట్ నుంచి అర్థం పర్థం లేని ట్వీట్లు




వరుస సిరీస్ విజయాలతో పట్టపగ్గాలు లేకుండా దూసుకుపోతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు సోషల్మీడియాలో ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. హిట్మ్యాన్ను అనుసరించేవారు ట్విట్టర్లో 20.2 మిలియన్లు, ఇన్స్టాలో 22.6 మిలియన్ల మంది ఉన్నారు. ఇన్స్టా అకౌంట్ను వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేసేందుకు మాత్రమే ఉపయోగించే హిట్మ్యాన్.. ట్విట్టర్లో మాత్రం క్రికెట్కు సంబంధించిన ఫోటోలను పోస్ట్ చేస్తుంటాడు. కాగా, ఇవాళ (మార్చి 1న) రోహిత్ శర్మ ట్విట్టర్ అకౌంట్ నుంచి వచ్చిన ట్వీట్లు అతని అభిమానులను అయోమయానికి గురి చేస్తున్నాయి. 'నాకు కాయిన్ టాస్ అంటే ఇష్టం. ముఖ్యంగా అవి నా కడుపులోకి ఎప్పుడైతే చేరతాయో..' అంటూ రోహిత్ అకౌంట్ నుంచి పలు అర్థం పర్థం లేని ట్వీట్లు వచ్చాయి. ఇవి చూసిన అభిమానులు రోహిత్ భాయ్కి ఏమైంది..? అర్థం పర్థం లేని ట్వీట్లతో తికమకపెడుతున్నాడంటూ గుసగుసలాడుకుంటున్నారు. ఎప్పుడూ ఇలాంటి ట్వీట్లు చేయని రోహిత్ కొత్తగా పిచ్చి పిచ్చి మెసేజ్లు చేస్తుండటంతో అతని అకౌంట్ హ్యాక్ అయ్యిందేమోనన్న అనుమానాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే, టీ20 వరల్డ్ కప్ 2021 తర్వాత విరాట్ కోహ్లి నుంచి టీ20 పగ్గాలు చేపట్టిన రోహిత్.. తదనంతర పరిణామాల్లో టీమిండియా ఫుల్టైమ్ కెప్టెన్గా నియమించబడిన విషయం తెలిసిందే. రోహిత్.. కెప్టెన్గా బాధ్యతలు చేపట్టాక వరుసగా మూడు టీ20 సిరీస్లు, ఓ వన్డే సిరీస్ (విండీస్పై)ను క్లీన్స్వీప్ చేయడంతో పాటు పొట్టి క్రికెట్లో వరుసగా 12 విజయాలు సాధించి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. శ్రీలంకతో మొహాలీ వేదికగా మార్చి 4 నుంచి ప్రారంభమయ్యే టెస్ట్ మ్యాచ్ ద్వారా రోహిత్ సుదీర్ఘ ఫార్మాట్ కెప్టెన్గా కెరీర్ మొదలెట్టబోతున్నాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**